ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి





# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం | కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674



గురువారం 09 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 95
Thursday 09 July 2026 | Vol.No 28 Issue No .95
హైదరాబాద్ | Hyderabad
➪ పేజీలు: 12+12
➪ వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in


# పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి

- ఇరాన్, అమెరికాల మధ్య పరస్పర దాడులు
- అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు
- బహ్రెయిన్, కువైట్‌లపై దాడులు



టెహ్రాన్,జులై8 : పశ్చిమాసియాలో మళ్లీ అగ్గి రాజుకుంటోంది. పశ్చిమాసియా మరోసారి నిప్పుల కొలిమిగా మారింది. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత మోగుతోంది. అగ్రరాజ్య దాడులపై తీవ్రంగా మండిపడ్డ టెహ్రాన్.. ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. బహ్రెయిన్, కువైట్‌లో అమెరికాకు చెందిన 85 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు ప్రయోగించింది. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులకు ప్రతిస్పందనగా.. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. దీనిపై ఐఆర్‌జీసీ తీవ్రంగా స్పందించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అగ్రరాజ్యం ఉల్లంఘించిందని ఆరోపించింది. దీనికి తాము కూడా ప్రతీకారం తీర్చుకుంటామని, అందుకే ఈ తాజా

మిగతా 2లో..

## గోద్రెజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

- ఖమ్మం జిల్లాలో ఏర్పాటుపై సిఎంతో చర్చలు
- రేవంత్‌తో భేటీ అయిన గోద్రెజ్ ప్రతినిధులు



మిగతా 2లో..

## సిఎం రేవంత్ రెడ్డితో కెనడా బృందం భేటీ

తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి



మిగతా 2లో..

## రేవంత్‌తో మలేషియా ఎంపి శరవణన్ భేటీ



హైదరాబాద్,జూలై8ద: ఎం.సీ.ఆర్.హెచ్.ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మలేషియా పార్లమెంటు సభ్యుడు డా. ఎం.శరవణన్. మర్యాదపూర్వకంగా కలిసారు. గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్ 2026 లో పాల్గొనడానికి హైదరాబాద్ కు వచ్చిన శరవణన్ సిఎంతో భేటీ అయ్యారు. సీఎంని కలిసిన వారిలో గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్ 2026 పాల్గొన్న మరికొందరు అంతర్జాతీయ ప్రతినిధులు ఉన్నారు..పర్యావరణ, సామాజిక, పరిపాలన పరమైన అంశాలతో పాటు మౌలిక సదుపాయాలు, ఏఐ వినియోగంతో పాటు భవిష్యత్తు పెట్టుబడులపైన ముఖ్యమంత్రి, శరవణన్, అంతర్జాతీయ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది. మావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## దివంగత వైఎస్‌కు రేవంత్ నివాళి



హైదరాబాద్,జూలై8 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. వైఎస్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ లోని నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాలతో అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైఎస్ సేవలను కొనియాడారు.



## ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

- ఇప్పటికే బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు
- పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోంది
- జూరాల, నెట్టంపాడు ముంపు భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- జోగులాంబ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 2లో..

## తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తప్పుదోవ పట్టించే యత్నం
- 2013 లోనే సింగరేణికి అధికారికంగా కేటాయింపు
- మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్,జూలై8 : సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్‌కు తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు. వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల-2 బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం భట్టి

మిగతా 2లో..

## నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

- ఎయిమ్స్‌పై సమీక్షించనున్న మంత్రి

హైదరాబాద్,జూలై8 : కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. గురువారం ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు.



మిగతా 2లో..

## చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

- చెరువుల ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయడం లేదు,
- దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయరా,
- తుమ్మడిహట్టి వద్ద అనుమతులు అంటే ఆనాడే ఎందుకు కట్టలేదు,
- క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన మిమ్ములను ఉరితీసినా పాపం లేదు
- మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీమంత్రి హరీష్ రావు



హైదరాబాద్,జూలై8 :గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయక పోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడు తూ.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే

మిగతా 2లో..

## యూరియా లభ్యతను మరింత సరళతరం

- మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్
- యాప్ లో బుకింగ్ చేసుకోలేనివారికి సులువైన మార్గం



హైదరాబాద్,జూలై8 : రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీ యూరియా అందుబాటును మరింత సులభతరం చేయటం కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పారదర్శకతను పెంపొందిస్తూ, సకాలంలో యూరియా పంపిణీ చేయటం కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ యూరియా బుకింగ్ సేవను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతులు తమ సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించి, ఆపరేటర్ సహాయంతో యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల. శ్రీధర్ బాబు నేతృత్వంలో పనిచేస్తున్న మీసేవ, వ్యవసాయశాఖతో కలిసి ఈ కొత్త చొరవను ప్రారంభిస్తుంది.రైతు తన పట్టాదారు పాస్‌బుక్ నంబర్‌తో సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించాలి. మీ సేవ ఆపరేటర్ రైతు వివరాలను

మిగతా 2లో..

## దేవాదాయ శాఖపై నేనెందుకు సమీక్షిస్తా

- నా అధికారలేంటో నాకు తెలియదా
- కొండా సురేఖ వ్యవహారంపై కడియం



మిగతా 2లో..

## ఇంకెన్నాళ్లు కాళేశ్వరంపై కట్టుకథలు

- నీళ్లు లేక రైతులు అవస్థలు పడుతుంటే చోద్యమా
- గోదావరి నీళ్లు ఎత్తిపోయడమే శరణ్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,జూలై8 : ఒకపక్క నీళ్లు లేక పలెల్లో రైతన్నల కన్నీళు పెట్టుకుంటుంటే.. మరోపక్క మేడిగడ్డ కాడ లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా కిందకు పోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంలో నీరో చక్రవర్తిని మించిపోయి సర్కారు

మిగతా 2లో..

## ఎపిలో హాస్టల్, గురుకులాల మెస్ ఛార్జీల పెంపు

- సంక్షేమ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు నిర్ణయం



అమరావతి,జూలై8 : హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీలను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్షేమ శాఖల మంత్రులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఛార్జీలపై 10 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని సీఎం

మిగతా 2లో..

## దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

- హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సమావేశం
- కుప్పంలో ఫుట్‌వేట్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమకు ఓకే



అమరావతి,జూలై8 : దక్షిణ కొరియా బుసాన్‌లో హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఏపీలో హ్యోసంగ్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆహ్వానం పలికారు. కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపోనెంట్ , మెటీరియల్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు. ఏపీలో నెక్స్ట్‌జెన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్అండ్‌డీ, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్

మిగతా 2లో..

## నిరంజన్ మృతి వార్తతో ఖిన్నుడైన పవన్

- ఎక్స్ వేదికగా సంతాపం తెలిపన డిప్యూటి సిఎం



అమరావతి,జూలై8 : హనుమకొండకు చెందిన తన అభిమాని నిరంజన్ మృతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది' అంటూ పవన్ కల్యాణ్ సంతాపం వ్యక్తం

మిగతా 2లో..

## నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ దెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ దెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ దెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌నకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

## దేవాదాయ శాఖపై నేనెందుకు సమీక్షిస్తా

జనగామ,జూలై8 : తాను ఎక్కడా దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షలు చేయడం కానీ, మంత్రి కొండా సురేఖ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కానీ చేయలేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. జిల్లా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారంటూ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఏఐసీసీకి మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. 'నేను ఏ తప్పు చేయలేదు.. వివరణ ఎందుకు ఇస్తా' అని అన్నారు. ప్రోటోకాల్‌కు లోబడే పనిచేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పలు ఆలయాల సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు, ఆలయ చైర్మన్లను కలిశానని చెప్పారు. అధికారులతో ఎలాంటి సమీక్ష నిర్వహించలేదని, సమస్యలు మాత్రమే విన్నవించినట్లు వివరించారు. దేవదాయ శాఖలో నిధులు లేవంటే... నియోజకవర్గం లోని ఆలయాల సమస్యల పరిష్కారానికి ఎస్టిమేషన్‌లను మాత్రమే కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆ శాఖపై సమీక్ష నిర్వహించే హక్కు తనకు లేదని తెలుసన్నారు. ఇదంతా అవగాహన లోపంతోనే జరుగు తోందన్నారు. కొందరు కొత్త అలవాట్లు నేర్చుకున్నారని.. కాంట్రవర్సీ క్రియేట్ చేస్తూ ప్రజల మధ్యలో ఉండాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం.. మంత్రులను అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కలుస్తానని చెప్పారు. ఆలయాల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే కమిషనర్‌ను కలిసినట్లు కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

## ఇంకెన్నాళ్లు కాళేశ్వరంపై కట్టుకథలు

తమాషా చూస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ మీద కక్షతో రైతన్నలకు శిక్ష వేయడం తగునా అని నిలదీశారు. ఎల్‌నినో పడగ విప్పుతుంటే..ముప్పు ముంచుకొస్తుంటే ఇంకా రాక్షస రాజకీయ క్రీడలు ఆడుతూ కూర్చుంటారా? ఇంకెన్నాళ్లు కాళేశ్వరం మీద దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తారు? ముఖ్యమంత్రికి రైతు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా? అని మండిపడ్డారు. మీ పగలు.. ప్రతీకారాలు ప్రతిపక్షం మీద తీర్చుకోండి, అన్నంపెట్టే రైతును మాత్రం ఆగం చేయకండి అని హితవు పలికారు. కాళేశ్వరంలో నిండుగా నీళ్లు పారుతున్నా మీ పొలాలను ఎండబెతున్న కాంగ్రెస్ కర్కశ పాలన తీరును ప్రశ్నించండి అని తెలంగాణ రైతన్నలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడా చుక్కనీళ్లు లేని కాలంలోనూ.. కాళేశ్వరమే ప్రాణెళిశ్వరమై కాపాడుతుందని అర్థం చేసుకోవాలన్నారు.వానల్లేక.. ఎవుసం జరగక అన్నదాత అల్లాడుతుంటే ప్రభుత్వానికి పాపం అనిపించడం లేదా? కాళేశ్వరం దగ్గర పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలను ఎత్తిపోసి..గోస తీర్చాలన్న సోయి కలగట్లేదా? అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. లోటు వర్షపాతంతో నాట్లు పడట్లేదు.. విత్తనాలు వేయట్లేదు.. పంటలు సాగుచేసే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వమేమో ఏమీ పట్టించుకోకుండా దున్నపోతు మీద వానపడ్డట్టే వ్యవహరిస్తున్నదని తెలిపారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను నడిపించి.. కరువు రాకుండా కాపాడు కోవాలన్న బుద్ధి ఎందుకు లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## నిరంజన్ మృతి వార్తతో ఖిన్నుడైన పవన్

చేశారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. అలాగే నిరంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ తీరని విషాదాన్ని భరించే శక్తిని వారికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించానని అన్నారు. కాగా, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ కోరిక మేరకు గత నెల 17న పవన్ కల్యాణ్ హనుమకొండలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం అర్ధరాత్రి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిరంజన్ తుదిశ్వాస విడిచాడు. ఈ విషాద ఘటనపై పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. చిన్నారితో గడిపిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

## గోద్రెజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

హైదరాబాద్,జూలై8 : తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. కమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రేజ్ అగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ. 300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సీరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గా÷–డ్గ÷న్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ అగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గా÷–డ్గ÷న్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో కెనడా బృందం భేటీ

హైదరాబాద్,జూలై8 : కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ–క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. నిలి గిల్బర్ట్, మహేశ్ కొండూరు అమిత్ మెహ్రా ,దిలెక్ , థామస్ ఫ్రోలిక్, సెంథిల్ తొండమాన్, సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

## ఎపిలో హాస్టల్, గురుకులాల మెస్ ఛార్జీల పెంపు

పేర్కొన్నారు. ఎంజేపీ స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ. 500 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హాస్టళ్లు, గురుకులాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మెస్ ఛార్జీల పెంపునపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించవచ్చని తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు సొంతిళ్లు మాదిరిగా సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

# పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి

ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించింది. బహ్రెయిన్ లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్, కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్ బేస్ సహా అగ్రరాజ్యానికి చెందిన 85 కీలక మిలిటరీ స్థావరాలను టా÷–గ్గ÷ట్ చేసినట్లు పేర్కొంది. వాటిపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిపింది. బుషెహర్‌లో అమెరికా అత్యాధునిక డ్రోన్ ఎంక్యూ–9ను కూల్చినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు జరుగుతోన్న వేళ ఈ ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం గమనార్హం. దీనిపై ఐఆర్‌జీసీ స్పందిస్తూ.. తమ చారిత్రక కార్యక్రమాన్ని మరుగున పడేసేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టింది. తాజా దాడులపై ఇరాన్ స్పీకర్ ఘాలిబఫ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వేధింపులు, బెదిరింపుల శకం ముగిసింది. ఇక మేం తలొగ్గబోం. అమెరికా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఆ దేశం ఎంత ఒత్తిడి చేసినా.. టెహ్రాన్ లొంగిపోదని రాసుకొచ్చారు. ఇరాన్‌పై ఈసారి అతిపెద్ద దాడి జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాదాపు 80కి పైగా లక్ష్యాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేసినట్లు తెలిపింది. టెహ్రాన్ కమాండ్, కంట్రోల్ నెట్‌వర్క్‌లు, కోస్టల్ రాడార్ సైట్లు, యాంటీ షిప్ మిసైల్ సామర్థ్యాలు, గగనతల రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఈ దాడుల్లో ఐఆర్‌జీసీకి చెందిన 60 చిన్న బోట్లు ధ్వంసమైనట్లు వెల్లడించింది. కాగా.. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాటో శిఖరాగ్ర సదస్సు కోసం తుర్కియేలో ఉన్నారు. అక్కడి నుంచే ఇరాన్‌పై తాజా దాడులకు ఆయన ఆదేశాలిచ్చినట్లు సమాచారం. మొత్తంగా అమెరికా,ఇరాన్ పరస్పర దాడులతో మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేసింది. హార్మూజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై దాడులు జరిగిన గంటల వ్యవధిలోనే ఇరాన్ సైనిక స్థావరాలు, నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపై విరుచుకుపడింది. ఈమేరకు యుఎస్ సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడులకు ఇరాన్ మూల్యం చెల్లించుకునేలా.. అమెరికా దళాలు ఈ దాడులు చేపట్టాయని పేర్కొంది. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలు, క్షిపణి నిల్వలు, డ్రోన్‌ల ప్రయోగ స్థావరాలను తమ సేనలు లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపైనా దాడులు చేసినట్లు చెప్పారు. ఖేష్మ్, బందర్ అబ్బాస్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ దాడులకు ముందే చమురు విక్రయాలకు సంబంధించి ఇరాన్ లైసెన్స్‌ను అమెరికా రద్దు చేసింది. హార్మూజ్‌లో ఇరాన్ చర్యలు ఆమోదయోగ్యం కావని, అందుకే లైసెన్స్‌ను రద్దు చేసినట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఈ చర్యను ఇరాన్ విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. ఇది తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దీని పర్యవసానాలకు అమెరికా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పింది. ఇకపోతే బహ్రెయిన్, కువైట్‌పై బుధవారం ఇరాన్ దాడులు చేసింది. బహ్రెయిన్‌లో మిస్సైల్ అలర్ట్ సైరన్ మోగించారు. ఇరాన్‌పై మంగళవారం అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో.. కౌంటర్‌గా ఇరాన్ అటాక్ చేసింది. అలర్ట్ సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని బహ్రెయిన్ ప్రకటన చేసింది. బహ్రెయిన్‌లో కానీ, కువైట్‌లో కానీ డ్యామేజ్ అయినట్లు ప్రస్తుతం ఎటువంటి సమాచారం లేదు. తాజాగా హోర్ముజ్ జలసంధిలో మూడు ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ దాడి చేసింది. ఆ దాడులకు బదులుగా శక్తివంతమైన రీతిలో అమెరికా ప్రతిదాడి చేసింది. సుమారు 80 టార్గెట్లను ధ్వంసం చేశామని, దీంట్లో ఐఆర్జీసీకి చెందిన 60 బోట్లు ఉన్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొన్నది. ఖాసిమ్ దీవి, బందర్ అబ్బాస్, సిరిక్ ప్రాంతాలపై దాడులు జరిగినట్లు ఇరానీ మీడియా తెలిపింది. స్థానిక ప్రజలు గాయపడినట్లు తెలిసింది. అయితే హోర్ముజ్‌లో మూడు ట్యాంకర్లపై దాడికి తామే బాధ్యులమని ఇరాన్ ఇప్పటి వరకు ప్రకటించలేదు.

## తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పడు ప్రకటన

మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తాడిచెర్ల–2 బ్లాక్‌కు సంబంధించిన అసలు చరిత్రను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ముందుంచారు. 2021 లోనే తాము మైనింగ్ లీజుకు సిద్ధమయ్యామని చెప్తూ సింగరేణి యాజమాన్యం కేంద్రానికి దరఖాస్తు చేసుకుందన్నారు. కానీ, ఆ మైనింగ్ లీజుకు ఆమోదం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నాన్చుతూ ఇప్పటి వరకు్ల÷ళ్లైను పెండింగ్‌లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కంపెనీకి లీజు ఇవ్వకుండా ఇలా ఆపడం సరికాదని తానే స్వయంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. 2024 మార్చి లో అప్పటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, ఈ బ్లాక్‌కు సంబంధించిన పూర్వపరాలన్నింటినీ వివరించామని తెలిపారు. ఆ తర్వాత స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా వినతి పత్రం కూడా సమర్పించారని గుర్తుచేశారు. ఈ మైనింగ్ లీజు ఇవ్వకపోతే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోతుందనే వాస్తవాన్ని కేంద్రం ముందు ఉంచి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పోరాడి ఆ అనుమతులు తెచ్చుకుందని స్పష్టం చేశారు. అదంతా దాచేసి, ఎప్పుడో ఉన్నదానికే తామే కేటాయించామని కేంద్రం ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ఎండగడుతూ.. 2022 లో కోయగూడెంలోని బ్లాక్–3 ని కేంద్రం వేలంలో పెట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. అలా ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన ఆ బ్లాక్.. అప్పటి నుంచి ఇప్పటి వరకు కనీసం ఓపెన్ కూడా కాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజంగానే సింగరేణి సంస్థకు మేలు చేయాలనే చిత్తశుద్ధి ఉంటే.. చట్టప్రకారం కోయగూడెం బ్లాక్–3 తో పాటు సత్తుపల్లి బ్లాక్–3 గనులను కూడా తక్షణమే సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని కనీసం వేలంలో కూడా పాల్గొననీయ కుండా నష్టం చేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్రం తన వైఖరి మార్చుకుని, గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న కోల్ బ్లాకులను, అలాగే తెలంగాణలోని అన్ని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు.

# చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాళీగా ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్కరోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయ వచ్చన్నారు. సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇప్పుడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి. అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు.మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది. కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టాలని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్‌ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అంటూ వ్యాఖ్యానించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్దానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్దాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు. తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్దాలు చెప్పారని.. అనుమతు లుంటే ఆ తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. పనులు చేయకుండా తుమ్మిడిహెట్టి పేరిట రూ. 2,328కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి పారుదల మంత్రిగా ఉత్తమ్, సీఎంగా రేవంత్ విఫలం అంటూ వ్యాఖ్యానించారు. 'తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర అనుమతి ఇచ్చి ఉంటే అగ్రిమెంట్ బయటపెట్టాలి. ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధం. లేకపోతే సీఎం రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్ విసిరారు.

# దక్షణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కుప్పం కేంద్రంగా దక్షిణ భారత సమగ్ర ఫుట్‌వేర్ తయారీ క్లస్టర్‌కు ప్రతిపాదన చేశారు. తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఏపీలో టైర్–1, టైర్–2 వెండర్లతో సప్లయర్ మీట్ నిర్వహించాలని హ్వాసంగ్‌కు ఆహ్వానం పలికారు. కుప్పంలో రూ. 900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్ – లెదర్ ఫుట్‌వేర్ ఎ÷–లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు హ్వాసంగ్ ప్రతినిధులు తెలిపారు. ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూల తయారీ లక్ష్యంగా హ్వాసంగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని ప్రతినిధులు వివరించారు. అడిడాస్ సహా గ్లోబల్ బ్రాండ్లకు క్షఇఓ సరఫరాదారుగా హ్వాసంగ్ ఉండనుందని వెల్లడించారు. తొలి దశలో ఎగుమతులు.. ఆపై దేశీయ మార్కెట్‌పై దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హ్వాసంగ్ ప్రతినిధులు తెలిపారు. అలాగే బుసాన్‌లోని షూఆల్స్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ ఫ్యాక్టరీని మంత్రి లోకేశ్ సందర్శించారు. అధునాతన టెక్నాలజీతో బూట్ల తయారీ ప్రక్రియను పరిశీలించారు. మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, స్మార్ట్ చిప్‌లతో తయారయ్యే షూస్‌పై ఆసక్తి కనపరించారు. పాదాల ఆరోగ్యానికి ప్రత్యేక వైబ్రేషన్ చిప్ టెక్నాలజీని లోకేశ్ పరిశీలించారు. రక్తప్రసరణ మెరుగుదల, కండరాల అలసట తగ్గించే స్మార్ట్ ఫుట్‌వేర్ తయారీ గురించి ఆయన తెలుసుకున్నారు. 'పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సీఈవో , ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ,ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్‌సన్‌లతో బుసాన్‌లో సమావేశ మయ్యాను. ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని వివరించాను' అని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

జోగులాంబ గద్వాల,జూలై8 : రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికల వచ్చినా వార్ వన్ సైడేనని మళ్ళీ అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో జరిగిన అన్నిఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు, ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు అందించారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామంలో జరిగిన సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సహచర మంత్రి వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపి వారికి ఆత్మీయ చిరు కానుకలను అందించడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గద్వాల జిల్లా ప్రజలు చూపించిన అభిమానం మరువలేనిదన్నారు.



పేదల ఆత్మ గౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు. దశాబ్దాల పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వంలో సాకారం చేస్తోంది. కుల, మత, రాజకీయాలకతీతంగా పేదలైతే అయితే చాలు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. జూరాల, నెట్టంపాడు ముంపు భూ నిర్వాసితులకు కూడ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. రెవెన్యూ శాఖ పరిధిలోని గద్వాల జిల్లా కావాల్సిన ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ప్రజాప్రభుత్వం అని మంత్రి తెలిపారు.

## యూరియా లభ్యతను మరింత సరళతరం

సేకరించి, సాగు విస్తీర్ణం మరియు పంట వివరాలను నమోదు చేస్తారు. రైతు ఎంపిక చేసిన ఎరువుల డీలర్ వద్ద అవసరమైన



యూరియా పరిమాణాన్ని బుక్ చేస్తారు. రైతు నమోదిత మొబైల్ నంబర్‌కు పంపిన ఓటిపిని ధృవీకరించిన తర్వాత వెంటనే బుకింగ్ ఐడి జారీ చేయబడుతుంది. మీ సేవ ద్వారా పొందిన బుకింగ్ ఐడి బుకింగ్ చేసిన తేదీని మినహాయించి 48 గంటలపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. బుకింగ్ గడువు ముగిసేలోపు రైతులు ఎంపిక చేసిన ఎరువుల డీలర్‌ను సంప్రదించి యూరియాను కొనుగోలు చేయాలి. సబ్సిడీ యూరియా బుకింగ్‌ను అధికారిక ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేదా మీ సేవ కేంద్రాల ద్వారానే చేయాలని వ్యవసాయశాఖ సూచిస్తోంది. ఓటిపి అందుకోవడానికి రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్ యాక్టివ్‌లో ఉండేలా చూసుకోవాలి. కేవలం పదిరూపాయల నామమాత్రపు సేవా రుసుముతో మీసేవ ద్వారా రైతులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఏవైనా సందేహాలు లేదా సహాయం కోసం సమీప వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఈ సౌకర్యాన్ని రాష్ట్రంలోని రైతులందరూ వినియోగించుకొని, సబ్సిడీ యూరియాను అధికారిక బుకింగ్ విధానం ద్వారా పొందాలని వ్యవసాయశాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# సంపాదకీయం

## కాళేశ్వరం కథ కంచికి చేరేదెలా ?

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎడతెగని పంచాయితీతో నష్టపోతున్నది రాష్ట్రప్రజలే. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్య పంచాయితీ కారణంగా నీటిని కోల్పోతున్నాం. ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునేలా చేసుకుని ముందుకు సాగడమే ఉత్తమం. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్ట్ అంటూ ప్రజాధనం వృధాచేయడం ఎంతమాత్రం సరికాదు. మేడిగడ్డ రిజర్వాయర్‌ను బాగు చేసుకోవడం, నీటిని వాడుకోవడం మినహా మరో గత్యంతరం లేదు. నిజానికి ఇక్కడ ప్రాజెక్ట్ నిర్మాణం కన్నా మించి ఖర్చు చేశారన్నది వాదన. అందుకు సంబంధించి మాత్రమే విచారణ సాగాలి. నిధులు దుర్వినియోగం జరిగితే నిలదీయాలి. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ముందుకు సాగాలి. దీన్ని ఇంకా తవ్వుతూ పోవడం వల్ల ఉపయోగం ఉండదన్నది గత రెండున్నరేళ్లుగా చూస్తున్నాం. నది తప్పు అంటే ..నీది తప్పు అంటూ ఇరు పార్టీల నేతలు పరస్పరం విమర్శించుకుంటూ..ఇది వారిద్దరి గొడవగా మార్చారు. ఇది ప్రజల సమస్య. తెలంగాణ ప్రజల సమస్య. ఖర్చు పెట్టిన డబ్బుకు న్యాయం చేయడం ముఖ్యం. అలాగే అవినీతి జరిగితే దానిపై పోరాడాలి. రెండున్నరేళ్లు గడిచినా ఇంచుమందం కూడా చర్య తీసుకోలేదు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఉపయోగించుకునేందుకు ఏంచేస్తే మంచిదో అదే చేయాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలతో కాలం వృధా చేయరాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరినా ఆయన సమాధానం చెప్పడని తేలిపోయింది. అసెంబ్లీలో గతంలోనూ చర్చ సాగింది. మరిన్ని చర్చలు చేయాలనుకోవడం సరికాదు. చర్చ కేవలం అవినీతిపైనే జరగాలి. కాళేశ్వరంలో ఎంతమేర అవినీతి జరిగిందన్నదే ముఖ్యం. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, రావడానికి కెసిఆర్ సిద్దంగా లేరు. ఇది జరగమెరిగిన సత్యం. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ అన్నది, అవినీతిపైనే సాగితే మంచిది. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను చేపట్టాలి. అలా చేసినా ఉపయోగామా లేదా అన్నది ఆలోచన చేయాలి. లక్షకోట్లను ఖర్చు చేశారు కనుక దానితో నీటిని ఉపయోగిం చుకునే శక్తి ఉంటుందా లేద అన్నది నిపుణులతో చర్చించాలి. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయకపోవడం వల్లే అది నిరూపయోగంగా మారింది. ప్రస్తుతానికి బ్యారేజీల్లో నీళ్లు నింపి ఎత్తిపోయాలని నిపుణుల కమిటీ చెప్పిందంటున్న సిఎం రేవంత్, దానిని ఎలా వయబుల్ చేస్తారో ప్రజలకు తెలియ చేయాలి. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి అంటూ ప్రజలను మరోమారు ప్రాజెక్టుల పేరుతో ముంచరాదు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కాంగ్రెస్ చిత్తశుద్దిని చాటుకోవాలి. కాళేశ్వరంలో ఒకవేళ బలవంతంగా నీళ్లు నింపితే బ్యారేజీలు పూర్తిగా కూలిపోతాయని అంటున్నారు. భద్రాచలం నగరం మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అది నిజమే అయితే న ఇపుణుల కమిటీ నివేదికలను బయటపెట్టాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీరు తీసుకోకుండానే.. తాము అధికారంలోకి వచ్చాక వేల కోట్ల అప్పులు కట్టాల్సి వచ్చిందని సిఎం రేవంత్ అంటున్నారు. ఇదే సందర్భంలో అప్పులను తగ్గించుకోవడం, ఉచిత పథకాలను సమీక్షించడం కూడా చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రం భరించే శక్తి కోల్పోతుందని గుర్తించాలి. నిపుణుల కంటే ఎవరు మంచి సలహాలు ఇచ్చినా తీసుకుంటామని చెబుతున్న రేవంత్ రెడ్డి ముందుగా ఆ పని చేయాలి. ఇప్పటికే ఎల్‌నినో వల్ల వర్షాలు వెనక్కి పోయాయి. గోదావరిలో ఇప్పుడే కొద్దిగా న ఈరు వస్తోంది. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు నీరు వస్తోంది. దీనిని ఒడిసి పట్టుకుని చెరువులు, ప్రాజెక్టులు నింపుకుంటేనే రైతులకు నీరు అందుతుంది. తాగునీటికి పరిష్కారం దక్కుతుంది. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. ప్రజా సొమ్ము గోదారి పాలు కాకుండా కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగ ఆనడచుకోవాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ఇంకా చర్చించడం వల్ల లాభం లేదు. నిత్యం అదే విషయం ప్రస్తావించకుండా ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని సీఎం రేవంత్ విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. అదే నిజమయితే ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై పోరాడాలి. నిధులు ఎక్కడ దారి మళ్లాయో గుర్తించాలి. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమల కు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పడం ఇప్పుడు సాధ్యం అయ్యే పనికాదు. తుమ్మడి హట్టికి మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయి కనుకనే మహారాష్ట్ర దీనికి అంగీకరించలేదు. విభజనకు ముందే ఈ పనిచేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయింది. ఏది ఏమైనా అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ అబద్దాలతో మభ్యపెట్టడం ద్వారా ప్రజాధనాన్ని వృధా చేయరాదు. కాళేశ్వరానికి ఇక ఒ మంచి ముగింపు తీసుకుని రావడం ఉత్తమం

# గుడిసెల్లో ఉండే ప్రతి పేదవాడికి శాశ్వత ఇల్లు

## రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 8 (విజన్ ఆంధ్ర)గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించిన ఆయన,మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గుడిసెల్లో నివసించే పేద కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 3.5 లక్షలు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేస్తూ పారదర్శకంగా పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక, మట్టి ఉచితంగా అందించాలని అధికారులను ఆదేశించారు. వనపర్తి నియోజకవర్గానికి రెండో విడతలో 2000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లకే రూ.275 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సబ్-రిజిస్ట్రార్ భవనం, ప్రెస్ క్లబ్ భవనం కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కొల్లాపూర్‌కు అదనంగా 2000 ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. మంత్రి వాకిటి శ్రీహరి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తికి ఇప్పటివరకు రూ.2200 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని, అదనంగా మరో 2000 ఇళ్లు, 640 ఎస్టీ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, ఎస్పీ సునీత రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో రూ. 14.25 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 8 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించి మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఆలయానికి చేరుకున్న మంత్రులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రాజాగారి బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. పురాతన రాజ భవనానికి పూర్వ వైభవం తీసుకొస్తూ ప్రజా వినియోగానికి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఇదే క్రమంలో రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణానికి రూ.2.25 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, ఎస్పీ సునీత రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా ధ్యారపోగు సుబ్రహ్మణ్యం



వనపర్తి జిల్లా ప్రతినిధి,జులై 8 (విజన్ ఆంధ్ర)భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన ధ్యారపోగు సుబ్రహ్మణ్యంను నియమించారు. జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, విస్తరణ కోసం నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శ్రీశైలం, కేతూరి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శులు పి. శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ వారియర్స్‌కు ప్రత్యేక శిక్షణ

## సైబర్ క్రైమ్ సీఐ శ్రీను నాయక్



వనపర్తి జిల్లా ప్రతినిధి,జులై 8 (విజన్ ఆంధ్ర)సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే ప్రధాన ఆయుధమని జిల్లా సైబర్ క్రైమ్ సీఐ శ్రీను నాయక్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్‌కు ఒకరోజు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీటీఎన్స్ , నిసీఆరీప్ప , సమన్వయ , సహాయగ్ , నాటగ్రిడ్ వంటి జాతీయ స్థాయి సైబర్ దర్యాప్తు పోర్టల్స్ తో పాటు జీఆర్ యం , యం ఆర్ యం వ్యవస్థల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించి ప్రాయోగిక శిక్షణ అందించారు. సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు కొత్త రూపాల్లో పెరుగుతున్నాయని, ప్రతి సైబర్ వారియర్ ఆధునిక సాంకేతికతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జాతీయ పోర్టల్స్ సమర్థవంతంగా వినియోగించడం ద్వారా దర్యాప్తు వేగవంతంగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. ప్రతి సైబర్ ఫిర్యాదుకు వేగంగా స్పందించి బాధితులకు సత్వర న్యాయం, మోసపోయిన నగదు రికవరీ కోసం బ్యాంకులతో సమన్వయం పెంచాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో వనపర్తి జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ రవి ప్రకాష్, జిల్లా సైబర్ వారియర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎజెండా అంశాలకు కలెక్టర్ ఆమోదం

## మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష



ఆదిలాబాద్, జులై 08 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రయోజనాలే పరమావధిగా నిలిచిన పలు కీలక ఎజెండా అంశాలకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలపడం పట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జూన్ 29న నిర్వహించిన ఆదిలాబాద్ మున్సిపాలిటీ సర్వసభ సమావేశంలో కొందరు కౌన్సిలర్లు ఎజెండాలోని అంశాలను వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో పట్టణ అభివృద్ధి ఆగిపోకూడదనే ఉద్దేశంతో, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచనల మేరకు ఆయా ఎజెండా అంశాలను తుది ఆమోదం కోసం జిల్లా కలెక్టర్ కు పంపించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజల అవసరాలను, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ మున్సిపాలిటీకి సంబంధించిన పలు కీలక అభివృద్ధి పనులకు ఆమోద ముద్ర వేశారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.50 లక్షలతో ఇంకుడు గుంతల ఏర్పాటు, రూ.90 లక్షలతో సానిటేషన్ వాహనాల కొనుగోలు, హరితహారం కార్యక్రమం కోసం రూ.35 లక్షల నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 49 వార్డుల్లో రూ.3.5 లక్షల చొప్పున నిర్వహించనున్న 99 దేస్ పట్టణ ప్రణాళిక 'ప్రగతి కార్యక్రమానికి సంబంధించిన బిల్లులతో పాటు మున్సిపాలిటీకి సంబంధించిన ఇతర ఎజెండా అంశాలను కూడా కలెక్టర్ ఆమోదించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ.. రాజకీయాంశాల కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమని భావించి, మున్సిపల్ ఎజెండా ఆమోదానికి ఎంతగానో సహకరించిన ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణ ప్రగతిని కాంక్షిస్తూ ఎజెండా అంశాలను ప్రత్యేకంగా ఆమోదించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు మున్సిపల్ పాలకవర్గం తరపున ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూకబ్జాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోండి

## కలెక్టర్, ఎస్పీలకు కాంగ్రెస్ ఫిర్యాదు



ఆదిలాబాద్, జులై 08 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్‌లో భూ కబ్జాలకు పాల్పడుతున్న స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావుతో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లను కలిసి ఈ మేరకు ఒక ఫిర్యాదు లేఖను అందజేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని బట్టి సావర్ గామ్ శివారులో గల సర్వే నెంబర్ 72/3 అసైన్డ్ భూమిలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తన భార్య పాయల్ ఉమ పేరు మీద రూ. 5 కోట్ల విలువైన 11 ప్లాట్లను ఎన్వోసీ రద్దు చేయించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని వారు ఈ లేఖలో ఆరోపించారు. ఇదే విషయమై ఈ నెల 7న మంగళవారం ఒక ప్రముఖ దినపత్రికలో శ్రీమతికి ప్లాట్ల బహుమతి పేరుతో కథనం కూడా ప్రచురితమైందని, ఆ ప్లాట్లకు సంబంధించిన అక్రమ రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లను సైతం తాము ఫిర్యాదుతో పాటు జతచేశామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వెంటనే ఈ భూకబ్జాపై దర్యాప్తు జరిపించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, అలాగే అట్టి రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కోరారు. దీనితో పాటు అదే 72/3 సర్వే నంబర్‌లో నూతన కలెక్టర్ భవన సముదాయానికి కేటాయించిన స్థలంలో కూడా కొందరు కబ్జాకు పాల్పడ్డారని, దీనిపై కలెక్టర్ దర్యాప్తు జరిపించి కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ భూకబ్జా వ్యవహారాన్ని కంది శ్రీనివాస రెడ్డి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి సైతం తీసుకువెళ్లనున్నట్లు పార్టీ శ్రేణులు వెల్లడించాయి. ఈ అక్రమాలపై అధికారులు తగిన చర్యలు చేపట్టకపోతే కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖిజర్ పాషా, కౌన్సిలర్లు తుమ్మల అన్నపూర్ణ, మహబూబ్, నాయకులు బండారి సతీష్, శాంతన్ రావు, రాషీద్, మంచాల మల్లయ్య, మంగేష్, అర్బాజ్, గొర్ల రాము యాదవ్, బూర్ల శంకరయ్య, పర్వేజ్, అశోక్, అల్చెట్టి నాగన్న, గుడిపల్లి నగేష్, దర్శనాల అశోక్, డేరా కృష్ణా రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాజలబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ను సందర్శించిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు





అలంపూర్ జూలై 08 (విజన్ ఆంధ్ర)బుధవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకే బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు చల్లా వెంకటరామిరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, బాస్ హనుమంతు నాయుడు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాజల బండ డైవర్షన్ (అర్ డి ఎస్) ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ కర్ణాటక ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ఎండ కట్టడం జరిగింది. ఆర్డీఎస్ ప్రాజెక్టు దగ్గర 100 మీటర్ల దూరం లో త్రాగునీటి పేరుతో కర్ణాటక ప్రభుత్వం నీటి దోపిడికి పాల్పడుతూ కురిడి డ్రింకింగ్ వాటర్ పేరుతో రోజుకు రెండు టీఎంసీలు తరలించే విధంగా దాదాపు 60% పనులు పూర్తి చేసింది. ఇంత జరుగుతా ఉంటే, నీటి వాటాను కోల్పోతా ఉంటే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకి నీరుఎత్తినట్లు పల్లెత్తు మాట అనకుండా గురువుకు దక్షిణ గా ఏపీ కి కర్ణాటక ప్రభుత్వానికి ధారాదత్తం చేస్తున్నాడు. ఇవాళ తెలంగాణ రాష్ట్ర నీటి వాటాను కోల్పోతా ఉంటే తెలంగాణ హక్కులను కర్ణాటక ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వానికి కట్టబెడుతూ దొంగ చాటున చీకటి ఒప్పందం చేసుకున్నటువంటి తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నడిగడ్డలో , పాలమూరు జిల్లాలో ఉన్నటువంటి రైతులు పోరాటానికి సిద్ధమవుతారు. ప్రాణాలు పోయినా సరే కచ్చితంగా తెలంగాణకు రావాల్సినటువంటి నీటి వాటాను కాపాడుకుంటాము. తుంగభద్ర నదిలో రావలసిన వాటను కృష్ణ నదిలో రావాల్సిన వాటరు కచ్చితంగా కాపాడుకోవాల్సిందే అని తెలిపారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తొత్తుగా మారి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడితే వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, కురువ పల్లయ్య, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం మిగులు భూమి పంపిణీ చేయాలి

## రాష్ట్ర మంత్రికి వినతి పత్రం అందజేసిన తెలంగాణ వ్యవసాయ వృత్తిదారులయూనియన్



గద్వాల జూలై 08 (విజన్ ఆర్ర)తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు మంత్రి పొంగులేటు శ్రీనివాస్ రెడ్డి కి యూనియన్ లెటర్ ప్యాడ్ ద్వారా జిల్లా ప్రధాన కార్యదర్శి జి నర్సింలు ఆధ్వర్యంలో యూనియన్ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూజోగులంబ గద్వాల జిల్లాలో వివిధ గ్రామాలలో వ్యవసాయ కూలి పనిపై ఆధారపడి కూలి పని చేసి చాలీచాలినంత వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న, దారిద్ర రేకున దిగువున ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ప్రభుత్వ మిగులు భూములను పేద కుటుంబాలకు పంపిణీ చేయాలని అన్నారు. ఇంతకుముందు ప్రభుత్వం భూములు ఎన్నో సంవత్సరాల నుండి పంటలు పండించుకుటు పోజీషన్ లో ఉన్న వారికి అ భూములు వారి పేరు పైన వెంటనే రిజిస్ట్రేషన్ చేసి పట్టాదారు పాసు బుక్కులు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈరోజు ప్రతి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కార్యక్రమంలో భూమి లేని నిరుపేదలు, టి వి వి యూ సభ్యులు మంత్రులు కు మెమోరాండం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పద్మమ్మ, ఎం వినోద,జయమ్మ, సునీతమ్మ, అంజనమ్మ, భీమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ రథయాత్రకు భక్తులు తరలిరండి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జులై08(విజన్ ఆంధ్ర) ఇస్కాన్ జగన్నాథ రథయాత్రకు భక్తులు భారీగా తరలిరావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఇస్కాన్ కంటేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నగరంలోని కంటేశ్వర్ ఆలయం నుంచి ఈ నెల 24న రథయాత్ర ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించే రథయాత్రలో ఇందూరు భక్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే..పరిమితమైన ఇస్కాన్ సేవలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయని కొనియాడారు. నీలకంఠేశ్వరాలయం నుంచి ప్రారంభమయ్యే రథయాత్ర నగరంలోని ప్రధాన వీధుల గుండా తిరిగి కంటేశ్వర్ లోని శ్రీరామ గార్డెన్ కు చేరుకుంటుందన్నారు. ఇస్కాన్ కంటేశ్వర వ్యవస్థాపక అధ్యక్షుడు రామానంద రాయి గౌరదాస ప్రభు జి, నిత్య చాంద్ ప్రభుజి, బలరాం ప్రభు జి, బిజెపి కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, సీనియర్ నాయకులు స్వామి యాదవ్, రఘుపతి గౌడ్, రోహిత్ ప్రభుజీ, సునీల్ ప్రభు జి, భార్గవ్ ప్రభుజి తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ ఎస్సీ హాస్టల్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

## పత్తాలేని వార్డెన్... సిబ్బంది
## వార్డెన్ ను సస్పెండ్ చేయాలంటూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా
## సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్డీవో, డిఎస్పి

బాన్సువాడ జులై 8 (విజన్ ఆంధ్ర ). బాన్సువాడ ఎస్సీ హాస్టల్ ఇంటర్ విద్యార్థిని గురువారం ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం లోని ఎస్సీ ఇంటర్మీడియట్ వసతి గృహంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అమృత (18) వసతి గృహం లోనే ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని టీచర్స్ కాలనీ లోని ఎస్సీ హాస్టల్లో ఉంటూ ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని అమృత డోంగ్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిందని వారు తెలిపారు. అమృత బుధవారం కాలేజీకి వెళ్లకుండా హాస్టల్లోనే ఉ ండిపోయిందనీ ఆ తర్వాత గమనిస్తే ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ ఆర్డిఓ రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి విట్టల్ రెడ్డి లు సంఘటన స్థలాని కి చేరుకొని ఆత్మహత్య గల కారణాల పై విచారణ చేపట్టారు. అయితే రాత్రి నుంచి వసతి గృహ వార్డెన్ పత్తా లేకుండా పోయిందని ఎన్ని రోజుల నుండి రావడం లేదు తెలవడం లేదని విద్యార్థి ని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలిసి కూడా వసతి గృహాని కి రాకపోవడం పై విద్యార్థిని తల్లిదండ్రులు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం తల్లిదండ్రులు వసతి గృహానికి వచ్చిన వార్డెన్ సిబ్బంది ఎవరు కూడా వసతి గృహం లో లేరు అని పత్తా



లేకుండా పోయారని తమ కూతురు ఆత్మహత్యకు గల కారణాలు తెలపాలని వారు డిమాండ్ చేశారు. అయితే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు ఎస్సీ వసతి గృహం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థిని మృతికి గల కారణాల పై సమగ్ర విచారణ చేపట్టాలని వసతి గృహంలో పత్తా లేకుండా పోయిన వార్డెన్ పై సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో వసతి గృహం ముందు కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. డీఎస్పీ ఆర్డీవోలు విద్యార్థిని మృతి కి గల కారణాలపై సమగ్ర విచారణ చేపడతామని హామీ ఇవ్వడంతో టిఆర్ఎస్ నాయకులు ధర్నా విరమించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కాగా ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ధర్నా కార్యక్రమం లో టిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, మాజీ కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ అక్బర్, కౌన్సిలర్ ఖలీల్, విద్యార్థి నాయకులు బైరాపూర్ రవీందర్ గౌడ్ తదితరులున్నారు.

# కాలనీలో అధికారులు,

## మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, జూలై 8,(విజన్ ఆంధ్ర) : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలోఅధికారులతో కలిసి మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ్ నగర్, సీఫెల్ కాలనీ ఎంట్రెన్స్ రోడ్డు వైన్డింగ్ లో మెట్లు తొలగించి క్లియర్ చేశామని తెలిపారు. కాలనీలో పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులపై ప్రత్యేక దృష్టి సారించానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ యాదవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీమాన్, ఓం రాజ్ , కృష్ణ,చంద్రకళ, పెద్దిరాజు, కిరణ్ కుమార్, సోమయ్య, వెంకటేశ్వర్లు,కామేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# తిమ్మాజిపేటలో టీజీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



తిమ్మాజిపేట రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) జూలై 08 బుధవారం : రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డితో కలిసి తిమ్మాజిపేటలో టీజీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజలకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా సేవలను అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు తిమ్మాజిపేట మండల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా నిలవనున్నాయి. ఆధునిక వసతులతో బస్ స్టేషన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందడంతో పాటు, ఈ ప్రాంత రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉందని, ప్రతి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ..నాగర్కర్నూల్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని దశలవారీగా పూర్తి చేస్తూ, రవాణా, విద్య, వైద్యం తదితర రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తున్నామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల అవసరాలే ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

# పల్లెల ప్రగతి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

## అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, జూలై 08 :( విజన్ ఆంధ్ర )గ్రామాల సంపూర్ణ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై సర్పంచ్ లు, గ్రామ సచివాలయ కార్యదర్శులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ అమలు, పన్ను వసూళ్లు, తడి, పొడి చెత్త, హానికారక, సానిటేషన్ వ్యర్థాల సేకరణ, వీబీ జీ రాంజీ అమలు తీరు, మౌలిక వసతులు, సదుపాయాల కల్పన, వాటర్ షెడ్ కార్యక్రమాల అమలు, లింకు రోడ్లు, సీ.సీ రోడ్ల నిర్మాణాలు, వీధి దీపాల నిర్వహణ, నిధుల వినియోగం, వన మహోత్సవం, తాగు నీటి సరఫరా పర్యవేక్షణ, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ సంస్థల నిర్వహణ తీరుతెన్నుల పరిశీలన, పెన్షన్ల పంపిణీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తిస్తూ, వాటి పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ లు, కార్యదర్శులు పరస్పర సమన్వయంతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, తద్వారా



సంబంధిత అధికారులు, సిబ్బందితో నిర్దేశిత పద్ధతిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని సూచించారు. ఏ గ్రామానికి ఏం అవసరం ఉంది అన్న వివరాలను ప్రభుత్వం తెలుసుకునేందుకు, తద్వారా అవసరమైన నిధులు, తగిన వనరులను సమకూర్చేందుకు గ్రామ పంచాయతీల సమగ్ర ప్రణాళిక దోహదపడుతుందని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తిస్తూ, 2026 - 2029 కాల పరిమితితో కూడిన మూడు సంవత్సరాలకు సంబంధించి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ద్వారా ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని అన్నారు. అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని హితవు పలికారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని, తదనుగుణంగా ముందుకు వెళ్తే పల్లెలన్ని సంపూర్ణ ప్రగతితో వికసిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, సర్పంచ్ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి లో ప్లాస్టిక్ నిషేధం ఒట్టి మాటేనా..!

## దుకాణాల్లో యథేచ్ఛగా విక్రయాలు..
## పట్టించుకొని అధికారులు

మెట్ పల్లి జూలై 08 (విజన్ ఆంధ్ర): ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమాదకరమని వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదు. 50 మైక్రాన్‌ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. దీన్ని పక్కాగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా పట్టణ వీధులు, మురుగు కాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయి. పర్యావరణం దెబ్బతింటోంది.విచ్చలవిడి వినియోగంమెట్ పల్లి లో దాదాపు అన్ని దుకాణాల్లో ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నప్పటికి వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పాలిథీన్ కవర్లు విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ హోల్‌సేల్ షాపులపై ఇంతవరకు అధికారులు దృష్టిపెట్టిన దాఖలాలు లేవు. కిల్లీ కొట్టు నుంచి సూపర్‌మార్కెట్ వరకు ప్లాస్టిక్ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గత ప్రభుత్వ హయం లో అధికారులు ప్లాస్టిక్‌ను వినియోగించే వారిపై కొరడా ఝుళిపించారు. వర్తక, వాణిజ్య సంఘాల వారితో వరుస సమావేశాలు నిర్వహించి, పారిశుధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టారు.సచివాలయ వ్యవస్థ ఉన్నా నిర్లక్ష్యమేమెట్ పల్లి మున్సిపల్ పరిధిలో వార్డు సచివాలయాల వ్యవస్థ ఉన్నా పారిశుధ్య నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. సచివాలయాల్లో పర్యావరణానికి ప్రత్యేక కార్యదర్శిని ప్రభుత్వం నియమించినప్పటికి ప్లాస్టిక్ నిషేదం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ముఖ్యంగా సచివాలయాలపై కార్యదర్శులు నిఘా పెట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. శానిటేషన్ కార్యదర్శులు దీనిపై దాడులు నిర్వహించి, ఆయా సచివాలయాల పరిధిలో పూర్తిగా ప్లాస్టిక్ నిర్మూలించాల్సి ఉన్నప్పటికి ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్లాస్టిక్ నిషేదం అమలుకు చర్యలు తీసుకునేముందు ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉంది. వ్యాపారుల తోనూ, చిరు దుకాణదారులతోనూ సమావేశాలు నిర్వహించి, ప్లాస్టిక్ విని యోగిస్తే అపరాధ రుసుములు విధించడంతో పాటు చట్టపరంగా చర్యలు చేపడితేనే ఫలితం ఉంటుంది.మెట్ పల్లి మొత్తం ఇదే పరిస్థితిమున్సిపల్ పరిధిలో లో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగం యథేచ్ఛగా సాగుతోంది. ప్లాస్టిక్ నిషేధిద్దామంటూ ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నా ప్రజల్లో మార్పు రావడం లేదు. నిషేధిత క్యారీ బ్యాగుల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవ హరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వ్యాపార సంస్థలు, కూరగాయలు, పండ్ల మార్కె ట్‌లో కవర్లు విరివిగా వాడుతున్నారు. అధికారులు ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఐఆర్ ఫారముల డిజిటలీకరణ గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా,జూలై 08,(విజన్ ఆంధ్ర); ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఫారముల డిజిటలీకరణ గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్, నిర్మల్ పట్టణంలోని గాజులపేట్ లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లు నింపి, తిరిగి ఇచ్చిన ఎస్ఐఆర్ ఫారముల డిజిటలికరణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ లు డిజిటలీకరణ ప్రక్రియను నిర్ణిత గడువులోగా పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు పూర్తిచేసిన డిజిటలైజేషన్ వివరాలను బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇంటికి వెళ్లి, నింపిన ఫారములను తిరిగి తీసుకోవాలని చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. సూపర్వైజర్లు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. స్థానికంగా నివాసం ఉన్న ఓటర్ల ఇంటికి వెళ్లి, వారు ఎస్ఐఆర్ ఫారములు నింపుతున్న



తీరును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ పై ఏవైనా సందేహాలు ఉంటే, హెల్ప్ డెస్క్ లో అధికారుల సహాయం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ దేవీదాస్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ కాంగ్రెస్ ఎస్సీ విభాగం పట్టణ అధ్యక్షుడిగా గోలి సదాశివ నియామకం

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడి హామీ



కొత్తగూడెం బ్యూరో, జూలై 09 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ గద్దల రమేష్ జిల్లా, మండల కమిటీల నియామకాలను ప్రకటించారు. ఇందులో భాగంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా గోలి సదాశివను నియమించినట్లు జిల్లా చైర్మన్ గద్దల రమేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గోలి సదాశివ మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, విధి విధానాలను ప్రజలకు చేరవేస్తూ, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడంతో పాటు, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను జిల్లా, రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానని చెప్పారు. పార్టీ నియమ నిబంధనలను పాటిస్తూ జిల్లా, రాష్ట్ర నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకువస్తానని స్పష్టం చేశారు. తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, మంత్రులకు, టీపీసీసీ నాయకులకు, జిల్లా అధ్యక్షులకు, జిల్లా చైర్మన్ గద్దల రమేష్‌కు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు గోలి సదాశివ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ప్రజా భద్రతే లక్ష్యం.. చట్టం అమలులో రాజీ లేదు

## వనపర్తి జిల్లా ఎస్పీ సునితారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 8 (విజన్ ఆంధ్ర)ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించడమే జిల్లా పోలీసు శాఖ ధ్యేయమని జిల్లా ఎస్పీ సునితారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆమె వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్‌లో ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, పరిష్కారం, సిబ్బంది ప్రవర్తన, స్టేషన్ పరిశుభ్రత, రికార్డులు, సీసీ కెమెరాల పనితీరు, పెండింగ్ కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్‌లికు పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల ప్రథమ బాధ్యత అన్నారు. అక్రమ రవాణా, గంజాయి, మాదక ద్రవ్యాలు, చోరీలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం షీ



టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేసే వారిపై సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా 112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ తనిఖీలో డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధరత్నం, ఎస్సై హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపల్ పాలన గాడి తప్పింది

## నిధుల కొరత, అధికారుల అలసత్వంతో అభివృద్ధి నత్తనడక – 9వ వార్డు కౌన్సిలర్ గంద్రకోట వాణి కుమార్

ములుగు జూలై 08;విజన్ ఆంధ్ర ప్రతినిధిమున్సిపల్ నూతన పాలకవర్గం ఏర్పడి 5 నెలలు గడుస్తున్నా పరిపాలన మాత్రం గాడిలో పడలేదని 9వ వార్డు కౌన్సిలర్ గంద్రకోట వాణి కుమార్ ఆరోపించారు.

కౌన్సిలర్లు ప్రజాసేవకు సిద్ధంగా ఉన్నా నిధుల లేమి, అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. వర్షాకాలం వచ్చినా దోమల లార్వా మందు పిచికారి, మురికి కాలువల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కనీస పనులు జరగడం లేదు. 132 మంది మున్సిపల్ సిబ్బంది ఉన్నా ప్రతి వార్డుకు ఇద్దరు చొప్పున పారిశు ధ్య కార్మికులను నియమించడంలో కమిషనర్ విఫలమయ్యారని విమర్శించారు. 9వ వార్డు సమస్యలు:1. విద్యుత్ స్తంభాలు: వార్డులో 46 స్తంభాలు వంగి, విరిగి ఉన్నాయి. కొత్తవి ఏర్పాటు చేయాలని ఐజు, మున్సిపల్ సమావేశంలో దరఖాస్తు ఇచ్చినా స్పందన లేదు. అమౌంట్ మున్సిపల్ కట్టాలని డి ఈ, నిధులు లేవని కమిషనర్ అంటూ బాధ్యతలు తోసుకుంటున్నారన్నారు. 2. చెత్త సేకరణ: 10 కొత్త వాహనాలు తెస్తామని 2 నెలలుగా చెబుతున్నా అమలు లేదు. కనీసం ప్రతి వార్డు కార్నర్‌లో చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 3. రోడ్లు, డ్రైనేజీ: 9వ వార్డులో 4.5 కి.మీ మేర రోడ్డు, డ్రైనేజీ అవసరం ఉండగా, ఉన్న రోడ్లనే పాడుచేసి నాణ్యత లేకుండా పనులు చేస్తున్నారని ఆరోపించారు. పాత పైప్‌లైన్, కరెంటు స్తంభాలు తీయకుండానే కోట్ల నిధులు దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. 4. మెయిన్ రోడ్డు డ్రైనేజీ: కృష్ణ కాలనీ వద్ద డ్రైనేజీ అడుగుభాగం వంపుగా ఉండటంతో నీరు నిలిచిపోతుందని, దీనిపై కమిషనర్, కలెక్టర్‌కు పలుమార్లు వినతులు ఇచ్చినా పరిష్కారం లేదన్నారు. గత కమిషనర్ రమేష్ ఒక నెలలో కోటి రూపాయల ఇంటి పన్ను వసూలు చేసి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ప్రస్తుత కమిషనర్, చైర్మన్ వార్డు పరిశీలనకు ఏడాదికి ₹7,20,000 ఖర్చు చూపిస్తున్నారని, కనీసం అంత బాధ్యతతో ఇంటి పన్ను వసూలు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని



సూచించారు. భివృద్ధిని పక్కనపెట్టి కమిషన్ల కోసం పనిచేయడం సరికాదని, వెంటనే స్పందించి మంత్రి సీతక్క సహకారంతో ములుగును అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని కోరారు. లేకుంటే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పాపన్నపేటలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన: ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పాపన్నపేట,

విజన్ ఆంధ్ర, పాపన్నపేట,జూలై 08 :మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో బుధవారం పాపన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలు, వ్యాపారస్తులు మరియు యువతకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ముఖ్యమైన జాగ్రత్తలు:నకిలీ లింకులు & క్యూఆర్ కోడ్‌లు: పార్ట్ టైమ్ ఉద్యోగాలు, లాటరీలు, తక్కువ ధరకే వస్తువులు వస్తాయంటూ మొబైల్ ఫోన్లకు వచ్చే నకిలీ లింకులను క్లిక్ చేయవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్‌లను (ఉ= జశీఎవం) స్కాన్ చేయవద్దని చౌరస్తాలోని వ్యాపారులను హెచ్చరించారు.ఓటీపీలు, పిన్ నంబర్ల గోప్యత: బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ సిబ్బంది పేరుతో ఫోన్లు చేసి అడిగినప్పటికీ.. మీ ఆధార్



నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (ూూ) లేదా యూపీఐ పిన్ నంబర్లను ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు.లోన్ యాప్‌ల ఉచ్చు: సామాజిక మాధ్యమాలలో తక్కువ వడ్డీకే సులభంగా రుణాలు ఇస్తామనే నకిలీ లోన్ యాప్‌లను నమ్మి డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వాటికి మీ ఫోన్ గ్యాలరీ, కాంటాక్ట్ లిస్టు అనుమతులు ఇవ్వకూడదని తెలిపారు.సోషల్ మీడియాలో అపరిచితులు: ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని, వ్యక్తిగత ఫోటోలను షేర్ చేసి ఇబ్బందుల్లో పడవద్దని యువతకు హితవు పలికారు.మహిళల రక్షణకు 'టీ–సేఫ్': మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'టీ–సేఫ్' (ు-ఝుటవ) అప్లికేషన్‌ను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేయండి:ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఆలస్యం చేయకుండా మొదటి 24 గంటల (గోల్డెన్ అవర్) లోపు 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేయాలని ఎస్సై సూచించారు. వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బును నిందితుల ఖాతాల్లో హోల్డ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. బాధితులు నేరుగా www.cybercrime.gov.in పోర్టల్‌లో లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో, లేదంటే డయల్ 100 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యాపారులు, యువకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మహత్య ప్రయత్నం చేసిన వ్యక్తిని కాపాడిన మడికొండ పోలీసులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 8 (విజన్ ఆంధ్ర)ఈరోజు మడికొండ పోలీస్ మడికొండలో వాహన తనిఖీలు చేస్తుండగా అక్కడకు పల్లపు యాదగిరి మరియు అతని కుటుంబ సభ్యులు వచ్చి తన కుమారుడైన పల్లపు హర్షిత్ అను వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం కోసం రైల్వే ట్రాక్ మీద ఉన్నానని చెప్పడంతో వారు అతనిని వెతుకుతూ మడికొండ పోలీస్ వారి వద్దకు రాగ అట్టి సమాచారం ను మడికొండ పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ పుల్యాల కిషన్ కి సమాచారం అందించగా వెంటనే తన సిబ్బందిని రెండు గ్రూపులుగా చేసి రైల్వే ట్రాక్ వద్దకు పంపి అతని ఫోన్ నెంబర్ ద్వారా అతని ఆచూకీ కనుగొని అతడిని కనుకొని సురక్షితంగా అతని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. అతని ఆత్మహత్యకు గల కారణం అడుగగా ఇంట్లో అతని తండ్రి చదువుకోమని మందలించగా క్షణికావేశంలో ఆత్మహత్య ప్రయత్నం చేసానని చెప్పాడు. ఈ సందర్భంగా మడికొండ ఇన్స్పెక్టర్ శ్రీ కిషన్ మాట్లాడుతూ యువత క్షనికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని జీవితం చాలా విలువైనదని తెలిపారు. ఆత్మహత్య ప్రయత్నం చేసిన అబ్బాయిని కాపాడినందుకు మడికొండ ప్రజలు అక్కడున్నవారందరు మడికొండ పోలీస్ సిబ్బందినీ అభినందించారు.

## గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్‌లో 27 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశం

**జూలై 22 నుంచి హైదరాబాద్‌లో మూడు నెలల ఉచిత శిక్షణ**

**శిక్షణ అనంతరం ఉద్యోగంతో పాటు ఉన్నత విద్యకు అవకాశం**

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై -08(విజన్ ఆంధ్ర)జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉద్యోగ ఇంటర్వ్యూలలో 27 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన మొత్తం 37 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 27 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) పెద్దపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) మంథని, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) పెద్దపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) గోదావరిఖని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మారం, మైనారిటీ జూనియర్ కళాశాల (బాలికలు) మంథని, మోడల్ స్కూల్ర్యాపూర్ తదితర విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 22వ తేదీ నుంచి హైదరాబాద్‌లో మూడు నెలల పాటు ఉచిత భోజనం, వసతితో కూడిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఈ శిక్షణ ఉండనున్నదని చెప్పారు.శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఉన్నత విద్యను కొనసాగించేందుకు కూడా కంపెనీ అవసరమైన సహకారం అందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలను జిల్లాకు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు.ఉద్యోగాలకు ఎంపికైన 27 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి సంస్థలో మంచి ప్రతిభ కనబరచడంతో పాటు తమ కుటుంబాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన,జిల్లా యువజన క్రీడల అధికారి సురేష్ ,గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ హెచ్ఆర్ మేనేజర్ ఎం. ప్రభాకర్ రావు, హెచ్ఆర్ ప్రతినిధి ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ సర్కిల్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తం..!

**అధికారులకు చివాట్లు పెట్టిన మున్సిపల్ కమిషనర్**

**బుద్ధనగర్‌లో ఆకస్మిక తనిఖీ..**

**పేరుకుపోయిన చెత్తపై ఆగ్రహం..**

**వెంటనే తొలగించాలని ఆదేశాలు**



బోడుప్పల్/మేడ్చల్ జిల్లా,జూలై 8 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):బోడుప్పల్ సర్కిల్‌లో పారిశుధ్య నిర్వహణ ఎంత దారుణంగా ఉందో మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి స్వయంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో బయటపడింది. బుద్ధనగర్ ప్రధాన రహదారిలో పేరుకుపోయిన చెత్త, సకాలంలో జరగని వ్యర్థాల సేకరణ, రోడ్లపైనే పడివున్న స్వీపింగ్ వ్యర్థాలను చూసిన కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు గట్టిగా చివాట్లు పెట్టారు.పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా వెంటనే పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, ప్రతిరోజూ ఇంటింటా చెత్త సేకరణను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. స్వీపింగ్ ద్వారా సేకరించిన వ్యర్థాలు రహదారులపై పేరుకుపోకుండా వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం బుద్ధనగర్ కాలనీ రోడ్ నెం.4లో పట్టణ హరితీకరణ పనులను పరిశీలించిన కమిషనర్, అర్బన్ బయోడైవర్సిటీ (యూబీడీ) విభాగం ద్వారా ప్రతి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ప్లాంటర్ బాక్స్‌ల సంరక్షణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మొక్కలకు నీరు పోయడం, కలుపు తొలగించడం, కొమ్మల కత్తిరింపు వంటి అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.అలాగే ప్లాంటర్ బాక్స్‌లలో ప్లాస్టిక్ లేదా ఇతర వ్యర్థాలు వేయకుండా శానిటేషన్ సిబ్బంది ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, ఇంటింటా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిశుభ్రమైన కాలనీలు, పచ్చదనం పెంపు కోసం ప్రజల భాగస్వామ్యం కూడా అంతే కీలకమని పేర్కొన్నారు.అయితే కమిషనర్ స్వయంగా తనిఖీ చేసి అధికారులకు చివాట్లు పెట్టాల్సిన పరిస్థితి రావడం బోడుప్పల్ సర్కిల్‌లో పారిశుధ్య నిర్వహణ ఎంత నిర్లక్ష్యంగా సాగుతోందో స్పష్టంగా వెల్లడిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ,శానిటరీ డీఈ జాహ్నవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ని మర్యాదపూర్వకం గా కలిసిన యాదగిరిగుట్ట దేవస్థానం నూతన పాలక మండలి.హాజరైన మంత్రి కొండా సురేఖ. ఇటీవలె నూతనంగా ఏర్పాటైన యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి.సమావేశంలో పాల్గొన్న బోర్డు ఛైర్మన్ ఎం. సత్యనారాయణరెడ్డి.బోర్డు సభ్యులు వినోద్ వెంకటస్వామి (మీూూ) , కొణిదెల సురేఖ , విజయరాజం , పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ , డా మల్లయ్య ,స్వాతి కాంతమనేని , ఎం. రాఘవేందర్ రావు ,డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ .పాలక మండలి కి కి దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి.



## కరుడుగట్టిన గజదొంగ శ్రీరామ్ నరసింహాచారి అరెస్ట్, రిమాండ్

**-వివిధ పోలీస్ స్టేషన్ లలో పరిధిలో 70 ఇళ్లల్లో చోరీకి పాల్పడిన వైనం**

**-చాకచక్యంగా వ్యవహరించి అదుపులోకి తీసుకున్న హయత్ నగర్ పోలీసులు**

**-రూ.42 వేల నగదు, 42.3 తులాల బంగారం, 87 తులాల వెండి ఆభరణాల స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన వనస్థలిపురం ఏసీపీ పి.కాశిరెడ్డి**



ఎల్బీనగర్, జూలై 08 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ మహా నగరాన్ని టార్గెట్ చేసిన మోస్ట్ వాంటెడ్ కరుడుగట్టిన గజదొంగ శ్రీరామ్ నరసింహాచారి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. పగలు గుట్టు చప్పుడు కాకుండా రెక్కీ నిర్వహించడం రాత్రి సమయంలో అదే తడవుగా కన్ను పడిందంటే ఇల్లు ఖాళీ కావలసింది అన్నట్టుగా హైదరాబాద్ మహానగరంలో దాదాపు 70 ఇళ్లలో చోరీలకు పాల్పడి పోలీసులకే సవాల్ విసిరాడు. ఒకానొక సందర్భంలో పోలీసులకు చిక్కిన బెయిల్ పై బయటికి వచ్చి నేర ప్రవృత్తిని కొనసాగించడం పోలీసులకు తలనొప్పిగా మారింది. ఈ కరుడుగట్టిన గజదొంగ ఏకంగా నగరంలోని పదుల పదుల సంఖ్యలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసి యదేచ్ఛగా సొత్తును కొల్లగొట్టాడు. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల ప్రత్యేక విభాగం పోలీసులు నరసింహచారి ప్రత్యేక నిఘా పెట్టినప్పటికీ చాకచక్యంగా వ్యవహరిస్తూ తప్పించుకొని తిరగడంతో పోలీసులకు నిత్య తలనొప్పిగా మారింది. ఎట్టకేలకు నరసింహచారి సంచారంపై హయత్ నగర్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసులు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఉంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనస్థలిపురం జోన్ ఏసిపి పి కాశిరెడ్డి వివరాలు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ వాజ్పేయినగర్, చింతల్ జీడిమెట్ల ప్రాంతానికి చెందిన శ్రీరామ్ నరసింహాచారి అలియాస్ నయిమి అలియాస్ రాజేష్ (39) కులవృత్తి కార్పెంటర్, డ్రైవర్ గా కొంతకాలం జీవనం సాగించినట్లు ఏసీపీ తెలిపారు. ఈ క్రమంలో జల్సాలకు అలవాటుపడి అవసరాలకు డబ్బు లేకపోవడంతో దొంగ మారాడు. పగలు సమయంలో రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో చోరీ చేయడం ఇతనికి పరిపాటిగా మారిందని, ఇండ్లలో విలువైన వస్తువులు చోరీ చేయడం ప్రారంభించాడని తెలిపారు. ఇతనిపై నిఘా ఉంచడంతో విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగానూరు గ్రామంలో అతడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో అతడి వరద నుండి రూ.42 వేల నగదు, 42.3 తులాల బంగారం, 87 తులాల వెండి ఆభరణాల స్వాధీనం స్వాధీనం చేసుకుందామని ఏసిపి తెలిపారు. నరసింహచారిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో హయత్ నగర్ సిఐ శంకరయ్య, క్రైమ్ సీఐ సంతోష్, ఎస్ఐ నర్సింహా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**9 వందల గ్రాముల వెండి, రూ, 65 వేలు స్వాధీనం**

**మంచిర్యాల ఏసీపీ ప్రకాష్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 08,(విజన్ ఆంధ్ర)ఈనెల 5 న మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో జరిగిన దొంగతనం కేసును మంచిర్యాల పోలీసులు చేదించారు. బుధవారం మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలం దుబ్బగూడెం కు చెందిన రౌతు పవన్ ఈనెల 5 న విశ్వనాథ ఆలయం లో చొరబడి కార్యాలయం తలుపులు పగలగొట్టి, లోపలికి ప్రవేశించి,బీరువా తలుపు పగలగొట్టి అందులోని 9 వందల గ్రాముల వెండి వస్తువులు, రూ 65 వేలు తో పాటు ఒక మొబైల్ ఫోన్ దొంగిలించాడని తెలిపారు.కార్యాలయం లో విధులు నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ ఠాగూర్ ప్రతాప్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టడం జరిగిందన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ పర్యవేక్షణలో మంచేరియాల సిఐ ప్రమోద్ రావు, పోలీసు బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం తో దొంగను పట్టుకొని విచారించగా అతను తన నేరాన్ని ఒప్పుకొన్నాడని,దొంగలించిన వస్తువులు తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అంతేకాక ఈనెల 2 న తను బైపాస్ రోడ్డు లోని శివాలయం లో కూడా దొంగతనం చేశానని, అంతేకాక దేవాలయలలో మరియు ఇండ్లలో పలు ప్రాంతాలలో చేసిన దొంగతనాలను ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు.ఇతని పై పలు పోలీస్ స్టేషన్లలో సుమారు 20 కి పైగ కేసులు ఉన్నాయన్నారు.దొంగతనం కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకోవడంలో చాక చక్యం గా వ్యవహరించిన మంచిర్యాల ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్సై,మధుసూదన్ మరియు క్రైమ్ సిబ్బంది ఉపేందర్, మహేష్, లక్ష్మన్, తిరుపతి లను ఏసీపీ ప్రకాష్ అభినందించారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు పక్కా కార్యాచరణ

**డ్రైడే, నీటి నాణ్యత పరీక్షలు, ఫీవర్ సర్వేలు తప్పనిసరి ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, జూలై 8 (విజన్ ఆంధ్ర బ్యూరో):జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, మిషన్ భగీరథ శాఖల అధికారులు పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించిన సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవల సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులను సమర్థవంతమైన చర్యలతో నియంత్రించవచ్చన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిలో నిల్వ నీరు లేకుండా చూడటంతో పాటు ప్రజలకు పరిసరాలు, వ్యక్తిగత పరిశు భ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా జ్వరాల వ్యాప్తి కనిపిస్తే వెంటనే ఫీవర్ సర్వే నిర్వహించి అవసరమైన వైద్యం, మందులు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నీటి ద్వారా వ్యాధులు వ్యాపించకుండా అన్ని నీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ పక్కాగా నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల్లోని ఆర్.ఓ. ప్లాంట్లను తనిఖీ చేసి నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆర్.ఓ. ప్లాంట్లను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు, పరిశుభ్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. వర్షాల అనంతరం నీరు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వినియోగించడంతో పాటు ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.ప్రభుత్వ వైద్య సేవల వినియోగం పెంచాలిప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణుల నమోదు 100 శాతం పూర్తి చేసి క్రమం తప్పకుండా పరీక్షలు, మందులు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని వ్యాక్సిన్ల పంపిణీ లక్ష్యాలను పూర్తి చేయాలని, హెచ్‌పీవీ వ్యాక్సిన్, టీబీ పరీక్షలు, ఎన్‌సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు, వైద్య సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు.నాలుగు రంగుల చెత్త డబ్బాల నమూనా ఆవిష్కరణస్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణపై రూపొందించిన నాలుగు రంగుల చెత్త డబ్బాల నమూనాను కలెక్టర్ ఆవిష్కరించారు. తడి, పొడి, హానికరమైన, ప్రత్యేక చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా మారుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీసీహెచ్ఎస్ రవీందర్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## శారదానగర్ కాలనీ సమస్యలపై ఉన్నతస్థాయి సమీక్ష

**-కాలనీలోని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రెసిడెంట్ ప్రదీప్ రావు**



ఎల్బీనగర్, జూలై 08 (విజన్ ఆంధ్ర): ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ శారదానగర్ కాలనీలో నెలకొన్నటువంటి ప్రజా సమస్యలపై బుధవారం కాలనీ అసోసియేషన్ భవనంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో కాలనీలోని పలు సమస్యలను ఆయన అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమీక్ష సమావేశానికి హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మల్కాజ్గిరి రీజియన్ డైరెక్టర్ ఆపరేషన్-1 వాసా సత్యనారాయణ, సీజీఎం నాగేంద్రకుమార్, జిఎం మహేందర్, డీజీఎం నాగరాజు, మేనేజర్ ప్రియాంక, సిబ్బంది పాల్గొని కాలనీవాసులు వెల్లడించిన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం గడిచిన 30సంవత్సరాలుగా ఎదుకుంటున్న ప్రధాన సమస్యలపై అధికారులుగడ్డిపోలాలు, ట్రంక్ లైన్ చివర ప్రాంతం, అలాగే కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న మ్యాన్ హోల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా ఫేజ్-1,3లోని రోడ్ నెంబర్ 7లో గడిచిన 30 ఏళ్ల క్రితం కట్టినటువంటి మ్యాన్ హోల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్లు తక్షణ చర్యల్లో భాగంగా మార్చాల్సిన పరిస్థితులను కాలనీవాసులు క్షుణ్ణంగా వివరించారు. ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించిన ఆపరేషన్ డైరెక్టర్ సత్యనారాయణ తక్షణం చేయవలసిన పనులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని కాలనీ ప్రెసిడెంట్ ప్రదీప్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, గుమ్మా లక్ష్మి, రామకృష్ణ, సతీష్, యాదవరెడ్డి, మోహన్, రామ్ కుమార్, వైశాలి, పద్మ, అన్నపూర్ణ, జగదీష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, చింటూ, చంద్రశేఖర్, మధు, డా.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ షాపులో బాల కార్మికుడు..చికెన్ సెంటర్ యజమానిపై కేసు

కొత్తగూడెం బ్యూరో జూలై 09(విజన్ ఆంధ్ర) కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెవెన్ హిల్స్ ప్రాంతంలోని సూర్య ప్యాలెస్ సమీపంలో ఉన్న మదీనా చికెన్ సెంటర్లో బాల కార్మికుడితో పని చేయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు దాడి నిర్వహించి ఒక బాలుడిని రక్షించారు. జూలై 7న నిర్వహించిన తనిఖీల్లో చికెన్ షాపులో సహాయకుడిగా పనిచేస్తున్న 16 ఏళ్ల బాలుడు మహ్మద్ సోహెల్ ను బాల కార్మికుడిగా గుర్తించి రక్షించారు. బాలుడు రోజుకు రూ.300 కూలీతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తున్నట్లు విచారణలో తేలింది. ప్రస్తుతం అతను 9వ తరగతి మధ్యలోనే చదువు మానేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి దుకాణ యజమాని మహమ్మద్ సబ్బీర్పై కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 126/2026 కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.
రక్షించిన బాలుడిని సంబంధిత అధికారుల సమక్షంలో తల్లి నస్రీన్‌కు అప్పగించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, మైనర్లను పనుల్లో నియమించే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# చంపేస్తా... సుపారీ బెదిరింపులు

**-వైద్యుడికి రూ 15 కోట్ల సుపారీ బెదిరింపు.. రంగంలోకి దిగిన పోలీసులు.**

హన్మకొండ బ్యూరోచీఫ్ జులై 8( విజన్ఆంధ్ర ) : హనుమకొండ ములుగు రోడ్డు సమీపంలో ఆసుపత్రి నిర్మిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ వైద్యుడికి 4 రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి నుండి చరవాణిలో (ఫోన్) ప్రాణాపాయ బెదిరింపులు వచ్చాయి. "నిన్ను చంపేయడానికి కొందరు నాకు రూ 15 కోట్ల సుపారీ ఇచ్చారు. నీపై ఇప్పటికే రెక్కీ నిర్వహించాం. భారీగా డబ్బులు ఇస్తేనే వదిలేస్తాం, లేదంటే ఎక్కడికైనా వచ్చి చంపేస్తాం" అంటూ నిందితుడు ఫోన్ లో తీవ్రంగా బెదిరించాడనిప్రకటనలో తెలిపాడు, బాధితుడి ఫిర్యాదు మేరకు హనుమకొండ పోలీసులు నూతన చట్టం ప్రకారం ఈ క్రింది కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.పాత ఐపీసీ సెక్షన్లు 384, 506 స్థానంలో నూతన దీఛీూ సెక్షన్లు 308, 351 ని నమోదు చేసినట్లు సమాచారం. సాంకేతిక ఆధారాలు సదరు చరవాణి నెంబర్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

## మీ సందేహాలు నివృత్తి చేస్తాం దోమకొండ కోట ట్రస్ట్

కామారెడ్డి బ్యూరో జులై 8 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ కోట ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓటర్ లిస్ట్ పై (ఎస్ ఐ ఆర్) పై ఎవరికైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేస్తామని దోమకొండ కోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జి, గణేష్ తెలిపారు. భారత రాజ్యాంగ ప్రకారం ప్రతి ఒక్కరు ఓటర్ కావాలని, ఎవరికైనా సందేహాలు ఉంటే ట్రస్ట్ ఆధ్వర్యంలో సందేహాలు నివృత్తి చేస్తామని వారు పేర్కొన్నారు. అనుమానం ఉన్న, నిరుద్యోగులు ట్రస్ట్ సిబ్బందిని సంప్రదించాలని వారు సూచించారు.

# ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్**



బోడుప్పల్, జూలై 8 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా కెజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ తెలిపారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ డిపోలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో బుధవారం బంద్ పోస్టర్లను విద్యార్థి నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టుల భర్తీ, మౌలిక వసతుల కల్పన, హాస్టళ్ల సమస్యల పరిష్కారం, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణతో పాటు విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజలు జూలై 10న జరిగే బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు కృష్ణ, మహేష్, శ్రీకాంత్, వంశీ, అభి, వినయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ



కామారెడ్డి బ్యూరో జులై 8 ( విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ వెంకవ్వ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఎవరి ఇంటిలోని చెత్తను వారే తడి చెత్త పొడి చెత్త గా వేరు చేయడానికి చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలోని చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేయడానికి ఈ చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిత్యం ఇండ్లలో తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసిన వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇల్లు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటే గ్రామం శుభ్రంగా ఉంటుందని చెప్పారు. గ్రామస్తుల సహకారంతో స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శంకరయ్య ఉప సర్పంచ్ తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్యాధర బోధన తోనే గుణాత్మక విద్య - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..



కామారెడ్డి బ్యూరో జులై 8 (విజన్ఆంధ్ర) : కృత్యాధర బోధనతో విద్యార్థులను ఆకట్టుకుని తద్వారా గుణాత్మక విద్య అందించవచ్చునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గాంధారి మండల కేంద్రం లోని బాలికల ప్రాథమిక పాఠశాల ను ఆయా సందర్శించి విద్యార్థుల ప్రగతిని ఆయన పరిశీలించారు. పాఠశాల లో అవలంబిస్తున్న కృత్యాధర బోధన , ఆట పాటల ద్వారా విద్యను నేర్పించడం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను అదనంగా డిప్యూటేషన్ పద్ధతిలో సర్దుబాటు చేయాలని ఆయన జిల్లా విద్యాశాఖాధికారి ని ఆదేశించారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయాలనిఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలని ఆయన సూచించారు. కలక్టర్ గారి ఆదేశాల మేరకు ఇద్దరు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ వో మల్లికార్జున్, ఏం ఈ వో శ్రీహరి, స్థానిక సర్పంచ్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా ప్రజాకవి మహమ్మద్ నిస్సార్ ఆరవ వర్ధంతి



బోడుప్పల్, జూలై 8 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజానాట్యమండలి ముద్దుబిడ్డ, ప్రజాకవి మహమ్మద్ నిస్సార్ ఆరవ వర్ధంతి సందర్భంగా బుధవారం పీర్జాదిగూడ బస్ డిపో వద్ద తెలంగాణ ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకటాచారి మాట్లాడుతూ భౌతికంగా నిస్సార్ మన మధ్య లేకపోయినా ఆయన రచించిన వేలాది ప్రజా చైతన్య గీతాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో "వీర తెలంగాణ రగిలే విప్లవాల కిల్లరా", "పండు వెన్నెలలోన", "పేదలు వేసుకున్న గుడిసెల కోసం", "రండిరా మాయన్నో... లెండిరా కూలన్న" వంటి ఎన్నో పాటల ద్వారా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపారని కొనియాడారు.తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ శిక్షణా తరగతుల ద్వారా అనేక పాటలు, మాటలు, ఆటలు నేర్పి సాంస్కృతిక ఉద్యమానికి విశేష సేవలందించిన నిస్సార్‌కు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, సీపీఐ కార్యవర్గ సభ్యులు జంగిడి లక్ష్మి, బీసీ సంఘం అధ్యక్షుడు బాపిరాజు, రమాతార, నరసమ్మ, ఇస్తారి, సైదమ్మ, సోమరాజు, అండాలు, సరిత, భూతం ఐలయ్య తదితరులు పాల్గొని మహమ్మద్ నిస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..

**- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



సూర్యాపేట జూలై 08:(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం వాణిజ్య భవన్ సెంటర్ లో ఎవరు పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,లకు పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను తీర్చుకుంటూనే ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను వేగంగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. దాదాపు 68 లక్షల మంది రైతులకు రూ.7,500 కోట్లకు పైగా ఇప్పటికే జమ చేశారని, మిగిలిన నిధులను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇంత భారీ మొత్తాన్ని తక్కువ సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేయడం దేశ చరిత్రలోనే అరుదైన ఘట్టమని పేర్కొన్నారు.రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పండిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసిందని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.చివరగా, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలంతా మద్దతు ఇవ్వాలని పిలుపునిస్తూ, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున పాలాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి (వైయస్సార్) ది 77వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కోడి నాగరాజు, సైదులు, కొనతం రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, అబ్దుల్ రహీం, పోలగాని బాలు గౌడ్, బండారు వెంకన్న, పాలగాని కృష్ణ, గుణగంటి సతీష్, కోడి శివ, పట్టణ మాజీ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, నరేందర్ నాయుడు, చెంచాల నిఖిల్ నాయుడు, డిఆర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన భోజనాన్ని అందించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 8,(విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వం పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పాత ప్రభుత్వ ఉన్నత ప్రధానమంత్రి శ్రీ పాఠశాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని మూత్రశాలలు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూత్రశాలలు, మరుగుదొడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, కాలం చెల్లిన నిత్యవసర సరుకులను వినియోగించకూడదని, వంటశాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్య, మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని త్రిశూల్ పహాడ్ లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్వయం ఉపాధి, క్యాంపస్ ప్లేస్ మెంట్ పై ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తులు, సాదా బైనమా దరఖాస్తుల ప్రక్రియ, కార్యాలయ రికార్డులు, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తుల సంబంధిత అంశాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కుల, ఆదాయ, నివాస వంటి వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో నాయబ్ తహసిల్దార్ సరిత, మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు...





విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : దుబ్బాక పట్టణ కేంద్రంలో వైఎస్ఆర్ 77వ జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లు గారి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చంద్ర రెడ్డి మాట్లాడుతూ... రాజశేఖర్ రెడ్డి గారు 6 సార్లు శాసనసభ సభ్యులుగా 4 సార్లు లోక్ సభ సభ్యులుగా మొత్తంగా 10 సార్లు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా నాయకుడని, 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 వ ముఖ్యమంత్రిగా పనిచేశారని, వారి పాలనలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారని వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, కౌన్సిలర్లు తునికి సురేష్, శ్రీరామ్ సరస్వతి నరేందర్, ఐరేని అఖిల సాయి తేజ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి పద్మా రెడ్డి, పిట్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆకుల భరత్, మట్ట కిషన్ రెడ్డి, నాయకులు కొండే స్వామి రెడ్డి, కీసర శ్రీనివాస్, కడవెరుగు గోపి, ఆకుల దేవేందర్, మహమ్మద్ సలీం, బిల్లా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**భూంపల్లిలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు**

అక్బర్ పేట భూంపల్లి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను అక్బర్ పేట భూంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండా శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మర శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, రమేష్,సుమలత, చంద్ర సాగర్, కూతురి కుమార్, సాదిక్, ప్రదీప్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మధు మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 8, (విజన్ ఆంధ్ర) : ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఇంగ్లీష్, హిందీ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను ఉపాధ్యాయులు పెంపొందించుకోవాలని తెలిపారు. ఐసిటీ టూల్స్, ఏఐ లను భౌతిక శాస్త్రంలో వినియోగించే విధానం, రేపటి తరం విద్యార్థులను తయారు చేయాలంటే ముందుగా మనం సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్రంగా తెలుసుకోవాలని, శిక్షణ కార్యక్రమాల ద్వారా సమగ్ర విద్య అభ్యసన కార్యక్రమాలలో పాల్గొంటూ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని సవాళ్లకు ఎదుర్కొనే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు తయారు కావాలని తెలిపారు. టాయి ఆధారంగా విద్యాబోధన చేయాలని, విద్యార్థులకు ఈ సంవత్సరం అందజేసిన వర్క్ బుక్ లను సమర్థవంతంగా వినియోగించాలని, ప్రతి విద్యార్థికి డిజిటల్ లిటరసీపై అవగాహన ఉండే విధంగా విద్యాబోధన చేయాలని, ఇంట్రాక్టివ్ ప్లాట్ ప్యానల్స్ వినియోగించాలని, విద్యార్థులచే ప్రయోగాలు చేయించాలని, కృత్యాధార బోధన చేయాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి హోలిస్టిక్ విధానం అవలంబించడం ద్వారా విద్యా వికాసం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, శిక్షణ కేంద్ర ఇన్చార్జి ఉమబాల, జిల్లాస్థాయి శిక్షకులు దూడ రాజనర్సుబాబు, శ్రీనాథ్, రాయిస్ అహ్మద్ , సమ్మయ్య, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దోమకొండ లో పకడ్బందీగా నాకాబంది



కామారెడ్డి బ్యూరో జులై 8 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ప్రతిరోజు పకడ్బందీగా నాకాబ్బంది నిర్వహిస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు, మండల కేంద్రంలోని సబ్ స్టేషన్, ముత్యంపేట్ రోడ్డు, సంగమేశ్వర్ చౌరస్తా, అంచనూర్ రోడ్డులో నాగ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, సరైన వాహన దృపాత్రాలు లేకుండా, నో హెల్మెట్, రాంగ్ రూట్, ఇతరత్రా వాహనదారులకు చాలాన విధిస్తూ, వాహనాలపై చలాన్ లు ఉన్న వాహనదారులకు సంబంధిత మీసేవ కేంద్రంలో చెల్లించలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వాహనదారులు. కుటుంబంతో సహా సంతోషంగా ఉండాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే జైలు శిక్షతో పాటు జరిమానా తప్పదని హెచ్చరించారు, ద్విచక్ర, త్రిచక్ర, ఫోర్ వీలర్స్, భారీ వాహనాలు ను సైతం తనిఖీ చేస్తున్నట్లు, వాహనదారులు సంబంధిత వాహన ద్రోవపత్రాలతో పాటు పోలీస్ నియమ నిబంధన లు పాటించాలని వాహనదారులకు సూచించారు.

## గాంధారి మండలంలో (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**- ఈ నెల 20లోపు ఎన్యుమరేషన్ ఫారములు సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి**



కామారెడ్డి బ్యూరో జులై 8 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ – ఎస్ ఐ ఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యుమరేషన్ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో పేర్లు కొనసాగేందుకు ప్రజలందరూ ఈ నెల 20లోపు ఎన్యుమరేషన్ ఫారములను తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. అర్హులైన ఒక్కరు కూడా జాబితా నుండి వదిలిపోకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.గ్రామాల్లో అవగాహన కల్పించి, ప్రజల నుండి ఫారములు సేకరించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆర్డిఓ ప్రభాకర్, డిఆర్డిఓ కామారెడ్డి దామోదర్ రెడ్డి, ఈవో ఓ కామారెడ్డి మల్లికార్జున్, ,హౌసింగ్ డి యెల్లారెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీ ఓ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి..!

**- ఎమ్మెల్యే కృషి అభినందనీయం**

**- మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఆస యాదగిరి**



విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : దుబ్బాక కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయించడం పట్ల ఆయన కృషిని అభినందనీయమని దుబ్బాక మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ ఆస యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికై నిధులను మంజూరు చేయవలసిందిగా వినయపూర్వకంగా విజ్ఞాపన పత్రాలను అందజేయడం జరిగింది. అందులో భాగంగానే దుబ్బాక నియోజకవర్గం దుబ్బాకలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తక్షణమే మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు ఇవ్వడం పట్ల దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అంతేగాక దుబ్బాక మున్సిపాలిటి లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పో పాటు హబ్సిపూర్ నుండి దుబ్బాక వరకు ఫోర్ లైన్స్ రోడ్లు మంజూరు చేయవలసిందిగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించవలసిందిగా ఆయన కోరారు. వాటిని కూడా త్వరలోనే మంజూరు ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బాల బాలికల భవిష్యత్తు భారతదేశ భవిష్యత్తు అని విద్యా వైద్యంలో ముందు చూపుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను సీఎం ఒప్పించి మంజూరు చేయించడం పట్ల ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. 200 కోట్లతో నిర్మితమయ్యే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలను మంజూరు పట్ల ప్రత్యేకత చొరవ కనబరిచిన ఎమ్మెల్యే కు అందుకు సహకరించిన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికు దుబ్బాక నియోజకవర్గ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 18వ వార్డు అభివృద్ధే నా లక్ష్యం..!

**- ప్రజా సమస్యలపై కౌన్సిలర్ వెంటనే స్పందన...**



విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : దుబ్బాక మున్సిపాలిటీ 18వ వార్డులోని నీలకంఠ ఫంక్షన్ హాల్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ పక్కన పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలకు ఇబ్బందిగా మారడంతో 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరాం సరస్వతి నరేందర్ వెంటనే స్పందించి మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సిబ్బందితో వాటిని అక్కడి నుంచి తొలగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీరాం సరస్వతి నరేందర్ మాట్లాడుతూ... వార్డు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఈ వర్షాకాలంలో ఇళ్ల చుట్టూ మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మోరీలు, డ్రైనేజీ, పరిశుభ్రతకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలి

**- సంబంధిత అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 8 జులై : సిద్దిపేటజిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కె. హైమావతి తో కలిసి జిల్లాలో పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో భూసేకరణ మరియు ఆర్ అండ్ ఆర్ పెండింగ్ సమస్యల గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కమిషనర్ మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, కొండపాక, మద్దూర్, ధూల్మిట్ట మండలాలలో పెండింగ్లో ఉన్న తపాస్పల్లి రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణాలకు అవసరమైన పెండింగ్ లో ఉన్న భూమిని



మరియు గౌరవెల్లి ప్రాజెక్ట్ పెండింగ్ లో ఉన్న కాలువల నిర్మాణ భూ సేకరణకు అధికార యంత్రాంగం త్వరగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మల్లన్నసాగర్నిర్వాసితులకు అందించాల్సిన పెండింగ్ ఆర్ అండ్ ఆర్ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ప్రొహిబిషనరీ డిప్యూటీ కలెక్టర్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ అభివృద్ధిలో మరో చారిత్రక అడుగు

- రూ.12 కోట్లతో అత్యాధునిక బస్టాండ్‌కు శంకుస్థాపన,
- రాష్ట్రంలోనే ఆదర్శ బస్టాండ్‌గా తీర్చిదిద్దుతాం,
- ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాట పట్టించిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే,
- 365వ బస్టాండ్‌గా నాగర్‌కర్నూల్‌కు ప్రత్యేక గుర్తింపు,
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,
- నాగర్ కర్నూల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 08 అభివృద్ధిలో మరో కీలక మైలురాయి ఆవిష్కృతమైంది, పట్టణంలోని బస్ డిపో సమీపంలో నాలుగు (4)ఎకరాల ప్రభుత్వ స్థలంలో రూ.12 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వాణిజ్య సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేసేలా రూపుదిద్దుకోనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, శంకుస్థాపన చేశారు. ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దేశంలోనే అత్యుత్తమ ప్రజా రవాణా సంస్థగా ఎదుగుతోందని, ఒకప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న ఆర్టీసీ నేడు ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ లాభాల బాటలో పరుగులు పెడుతోందని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 10,170 బస్సులు, 97 డిపోలు, 364 బస్టాండ్లు, సుమారు 55 వేల మంది ఉద్యోగులతో తెలంగాణ ఆర్టీసీ ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చుతోందని, ప్రజా రవాణాలో తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని, మహిళా లక్ష్మీ పథకం ద్వారా ఇప్పటి వరకు 326 కోట్లకు పైగా మహిళా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, ఈ పథకం ద్వారా మహిళలు రూ.11,377 కోట్ల మేర ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నారని వివరించారు. మహిళలను బస్సుల యజమానులుగా భావిస్తూ వారికి ఆర్థిక భరోసా కల్పించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని, ఈ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, పదేళ్లపాటు కొత్త బస్సుల కొనుగోలు జరగలేదని, 53 రోజులపాటు సాగిన ఆర్టీసీ సమ్మె సమయంలో కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా సంస్థను మరింత సంక్షోభంలోకి నెట్టారని, అయితే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు వచ్చిన తర్వాత మూడు రోజుల్లోనే ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించడంతో పాటు వివిధ కారణాలతో ఉద్యోగాలకు దూరమైన 355 మంది ఉద్యోగులకు తిరిగి నియామక పత్రాలు అందించిందని గుర్తు చేశారు. ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడిన మంత్రి, ప్రజలు కూడా ఆర్టీసీని తమ సొంత సంస్థగా భావించి ఆదరించాలని, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ బీఎల్‌వోలు అందించే ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి, అవసరమైన ఫొటోలు సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటును జాబితాలో కొనసాగించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈసారి వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో రైతులు నీటి వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో అధిక లాభాలు ఇచ్చే పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే రైతులకు మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. నాగర్‌కర్నూల్‌లో నిర్మించనున్న నూతన బస్టాండ్ రాష్ట్రస్థాయిలోనే ఆదర్శ బస్టాండ్‌గా నిలిచేలా అత్యాధునిక ప్రమాణాలతో నిర్మిస్తామని, ప్రయాణికులకు అన్ని రకాల వసతులు కల్పించడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపడతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ పడటం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి పక్కా ఇల్లు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను ఆశపెట్టి నిరాశపరిచిందని తెలిపారు. హైదరాబాదులో 377 కొత్త రూట్లతో 7 లక్షల మంది ప్రయాణికులను చేరవేసేలా చర్యలు తీసుకున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకువచ్చిందన్నారు. ప్రతిరోజూ లక్షలాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తూ కుటుంబ ఆర్థిక భారం తగ్గించుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు రవాణా శాఖను సమర్థంగా నడిపిస్తూ ఆర్టీసీని లాభాల బాట పట్టిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీని ప్రైవేటీకరణ దిశగా నడిపించే ప్రయత్నాలు జరిగాయని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం సంస్థను మరింత బలోపేతం చేస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు భారీగా వడ్డీలు చెల్లిస్తూనే ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, రైతు సంక్షేమం, మహిళా సంక్షేమం వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని వివరించారు. నాగర్‌కర్నూల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని, మంచి నాయకత్వాన్ని ఎల్లప్పుడూ ప్రోత్సహించాలని కోరారు. ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు దూసుకుపోతుందని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకునేందుకు ఎప్పుడు సంసిద్ధంగానే ఉంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఉయ్యాలవాడలో రూ.200 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంతో పాటు రూ.12 కోట్లతో అత్యాధునిక బస్టాండ్ నిర్మాణం చేపట్టడం ప్రభుత్వ అభివృద్ధి చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో అనేక కోట్ల రూపాయలతో రహదారులు, సౌకర్యాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తయితే నాగర్‌కర్నూల్ పట్టణ రూపురేఖలు మారిపోతాయని, పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్, వాణిజ్య రంగం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నాగర్‌కర్నూల్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వంతో పాటు తాను కట్టుబడి ఉంటూ అభివృద్ధి పనులు కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళా లక్ష్మి పథకం అమలుతో మహిళలు చేసిన పొదుపు అంతర్జాతీయ స్థాయిలో కూడా చెప్పుకోదగ్గ విజయమని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 364 బస్టాండ్లు ఉండగా నాగర్‌కర్నూల్‌లో కొత్త బస్టాండ్ నిర్మాణం పూర్తయితే అది రాష్ట్రంలోని 365వ బస్టాండ్‌గా నిలుస్తుందని తెలిపారు. నూతన బస్టాండ్‌లో విశాలమైన ప్లాట్‌ఫారాలు, ఆధునిక వేచి ఉండే హాళ్లు, డిజిటల్ సమాచార వ్యవస్థ, పార్కింగ్ సౌకర్యం, షాపింగ్ కాంప్లెక్స్, వాణిజ్య సముదాయాలు, భవిష్యత్‌లో అవసరమైతే మల్టీప్లెక్స్ లేదా సినిమా థియేటర్ ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉండేలా ప్రణాళిక రూపొందించినట్లు, ఈ నిర్మాణం పూర్తయితే నాగర్‌కర్నూల్‌కు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని చెప్పారు. అనంతరం నాగర్ కర్నూల్ నుండి వయా తూడుకుర్తి నుండి వనపర్తి కి ప్రయాణించే బస్సును రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కలెక్టర్, జెండా ఊపి ప్రారంభించి బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అరుణా రెడ్డి నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, మహిళలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబం నుండి ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ గా గోపు మహేష్

**గోపు మహేష్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి సత్కరించన డిసిసి కార్యదర్శి ఆర్కే నాయుడు బేతాళ పాడు కాంగ్రెస్ నాయకులు.**



జూలూరుపాడు జులై 9 (విజన్ ఆంధ్ర ) జూలూరుపాడు మండలం బేతళ పాడు గ్రామానికి చెందిన గోపు మహేష్ ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగం సంపాదించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరుపేద కుటుంబం నుంచి ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగం సంపాదించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఆర్కే నాయుడు మాట్లాడుతూ గోవు మహేష్ మంచి వ్యక్తిత్వం కలిగిన విద్యార్థిగా చూసాము, మహేష్ పట్టుదల గ్రామం లో అనేకమందికి మార్గదర్శకం కావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు మహేష్ ఉద్యోగ రీత్యమరెన్నో పై స్థాయిలోకి వెళ్లాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చౌడం లక్ష్మీనారాయణ యువజన కాంగ్రెస్ నాయకులు బొడ్డు మల్లికార్జున్ బట్టు విజయరాజు కాంగ్రెస్ కార్యకర్తలు చౌడం నరేష్ పాల్గొన్నారు. రామయ్య ఉదయశ్రీ , రోజువారి కూలీలకు వెళ్లి పూట గడిపే నిరుపేద రైతు కూలీ ప్రతి రోజు రైతు వారి వ్యవసాయ కూలికి పోయి జీవనం సాగించే వారు. వారి ఆర్థిక పరిస్థితులు కష్టాలు పిల్లకు రాకూడదు అని, ప్రత్యేక శ్రద్ధ చూపి చదువు పట్ల అవగాహనా తెలుపుతూ పెంచారు. గోపి తన పదివ తరగతి పూర్తి చేసి కూలీ నాలి పనులలో మా నాన్నకి తోడుగా వుంటూ ఇంటర్ డిగ్రీ పూర్తి చేస్తూ తను ప్రతి శనివారం హైదరాబాద్ నుండి కొత్తగూడెం సంతకు రైలు ప్రయాణం చేసి నాన్న తో వీధి వ్యాపారం చేసి సంపాదించిన డబ్బుతో తన తమ్ముడు చదులు తన చదుల ఖర్చు చేస్తూ జీవనం సాగించే వాడు నా కోసం తన కష్టాన్ని త్యాగం చేస్తూ తన ఉద్యోగం సంపాదించి అమ్మ నాన్న లకు గ్రామానికి గొప్ప పేరు తేవాలని చెప్పేవాడు అని మహేష్ తన ఆవేదన వెక్తం చేస్తూ అమ్మ నాన్న కష్టాలు చూసి అన్నయ్య త్యాగం అందదండలే నన్ను ముందుకు నడిపాయి. అని ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగానికి సెలెక్ట్ అయిన మహేష్ అన్నారు తమ తల్లిదండ్రులకు అన్నకు ఉద్యోగం రావడానికి ప్రత్యేకంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పోరాటాలతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం

**- పేటలో ఘనంగా డిటిఎఫ్ సభ్యత్వ నమోదు**



నారాయణపేట , జూలై 8 (విజన్ ఆంధ్ర) : పోరాటాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు హైమావతి ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర లు అన్నారు బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రౌండ్ స్కూల్,మార్కెట్ లైన్ స్కూల్,ప్రాక్టీసింగ్ స్కూల్, గర్ల్స్ హై స్కూల్ శివాజీ నగర్,పరిమలా పూర్,భీమాండి కాలనీ లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల చేత సభ్యత్వాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటుతున్నప్పటకి కూడా ఇప్పటికి పిఆర్సి ని ప్రకటించకుండా పెండింగ్ డి ఏ లను అమలు చేయలేదని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం తన ఎన్నికల హామీల్లో చెప్పినట్టుగా కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే ప్రకటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు తెరుచుకుని నెల రోజులు గడుస్తున్నా, స్కూళ్లలో విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంమ్స్ అందడం లేదన్నారు. మరో వైపు చాలా స్కూళ్లలో ఉపాధ్యాయులు లేక బోధన తీవ్రంగా ప్రభావితం అవుతుందన్నారు .ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తామని ప్రభుత్వం మాట్లాడటం మంచిదే అయినా ఉపాధ్యాయులకు ఆ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లోని విద్యార్థులందరికీ ఉదయం పూట అల్పాహారపు సదుపాయాన్ని కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నో పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని తొలగించి వెంటనే నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు .విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఓ ఉపాధ్యాయుణ్ణి కేటాయించాలని అప్పుడే ప్రభుత్వం తన మాటలకు చేతలకు పొంతన కుదురుతుందన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డి టి ఎఫ్ నారాయణ పేట మండల కన్వీనర్ మౌనిక,మక్తల్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలశీ, రాష్ట్ర కౌన్సిలర్ పరందాములు పాల్గొన్నారు.

# జెనసేన పార్టీ తోనే పారదర్శికత పరిపాలన సాధ్యమౌతుంది

**- కొత్తగూడెంలో ఆదివారం జరిగే జనసేన పార్టీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేద్దాం .**

**- మండల అధ్యక్షులు ఉసెకల రమేష్.**




జూలూరుపాడు జూలై 9 (విజన్ ఆంధ్ర )భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంగా జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ ఉసికల రమేష్ ఆత్మీయ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఈనెల 12వ తారీఖు ఆదివారం రోజు న కొత్తగూడెం విద్యానగర్ శ్రీరామ ఫంక్షన్ హాల్ నందు జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్, అల్లాడి తనీష్ వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు జనసేన పార్టీ లో జాయిన్ అయి నా తర్వాత మొట్టమొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం విచ్చేస్తున్నారు.ఎంతోమంది పేదలకు జి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా వైద్యం అందించి, గొప్ప సేవలు అందించిన మహానుభావులు డాక్టర్ గడల శ్రీనివాసరావు అటువంటి నాయకులకు మనమంతా అండగా ఉండి మరెన్నో సేవా కార్యక్రమాలను వారి ద్వారా పేదలకు అందేలా మన జన సైనికులమంతా తోడుగా నిలబడదాం కావున పార్టీ నాయకులు, జనసైనికులు , వీర మహిళలు, పార్టీ అభిమానులు రాష్ట్ర నాయకులకు స్వాగతం పలుకుతూ ఆ రోజు జరగబోయే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం మరియు ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉంది అంటూ జన సైనికులకు,వీర మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు చలమల విజయ్, పురేటి జోగారావు, గణపసాయి, ఉదయ్ జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దుబ్బాకకు రూ.200 కోట్ల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుపై సీఎం రేవంత్, మంత్రి గడ్డం వివేక్, దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ నేతల పాలాభిషేకం

విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : దుబ్బాక కు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు ఈరోజు దుబ్బాక పట్టణ కేంద్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్‌కు చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఈ సందర్భంగా దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, పట్టణ అధ్యక్షులు మల్లు గారి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గనికి అభివృద్ధికి మరో కీలక అడుగు పడిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులను మంజూరు చేసి విడుదల చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ప్రత్యేకంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాల విద్యను అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తోందని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి ఈ విద్యాసంస్థ మంజూరు కావడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యతో



పాటు ఆధునిక వసతులు, డిజిటల్ విద్య, క్రీడా సదుపాయాలు, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ వంటి అనేక అవకాశాలను పొందుతారని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత నియోజకవర్గ విద్యా రంగంలో గణనీయమైన మార్పు వస్తుందని, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రభుత్వ విద్యకు కొత్త దిశ లభిస్తోందని కొనియాడారు.

## ఈ నెల 9న షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ జిల్లా రాక

**- పి.ఎస్. టు కమిషన్ సభ్యులు అశోక్ కుమార్ లక్కర్సు**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 8, (విజన్ ఆంధ్ర ) : షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ ఈ నెల 9వ తేదీన జిల్లాకు రానున్నారని పి.ఎస్. టు కమిషన్ సభ్యులు అశోక్ కుమార్ లక్కర్సు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 11.30 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో జిల్లా అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులతో షెడ్యూల్ తెగల రక్షణ చట్టాల అమలుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.

## రాష్ట్రస్థాయి అత్యపత్య పోటీలకు ఆలేరు పాఠశాల విద్యార్థి ఎంపిక.



నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 08 కల్వకుర్తి పట్టణంలో గవర్నమెంట్ హైస్కూల్లో తేదీ07.07. 2026న జరిగిన జిల్లా స్థాయి అత్యపత్య క్రీడల పోటీలలో తెలకపల్లి మండలంలోని ఆలేరు ఉన్నత పాఠశాల లో 7వ, తరగతి చదువుతున్న విద్యార్థి బి.గౌతమ్ రాజు సబ్ జూనియర్ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈనెల 11, 12 న సిద్దిపేటలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జి . నరహరి . ఫిజికల్ డైరెక్టర్ ఎ . బాలయ్య తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం ,ఆలేరు గ్రామపంచాయతీ ప్రథమ పౌరులు ు. ఆనంద్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి అమృతమ్మ హర్షం వ్యక్తం చేశారు.

# కనువిందు చేసిన "శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ" వార్షిక వేడుకలు

హైదరాబాద్ జూలై 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో, ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ "శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ", ఆధ్వర్యంలో "జాతీయ సాంస్కృతిక ఉత్సవం 2026" లో భాగంగా భారతీయ శాస్త్రీయ, జానపద కళా రూపాల ప్రదర్శన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం, సాయంత్రం రవీంద్ర భారతి ప్రధాన మందిరం, హైదరాబాద్ లో "శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ" 32వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని "శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ" వ్యవస్థాపకుడు డైరెక్టర్, ప్రముఖ జానపద్ధ కళాకారుడు, నిర్వాహకుడు ఎస్. గణేష్, అధ్యక్షుడు జానపద్ధ గాయకుడు పి. అమృత్ కుమార్, లయన్ కె.ఎస్.అశోక్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ జాతీయ సాంస్కృతిక






ఉత్సవంలో శాస్త్రీయ కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలతో కళాకారులు కన్నుల పండుగగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు, అందరి హృదయాలను దోచుకున్నారు. అలాగే శ్రవణానందకరంగా జానపద పాటలతో, శాస్త్రీయ సంగీతం తో కళాకారులు ప్రేక్షకులను విశేషంగా అలరించారు. ఈ వార్షిక సాంస్కృతిక వైభవం కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా "విజిల్ విజార్డ్", "కళారత్న" డా. కె. శివ ప్రసాద్, డాక్టర్. జె.బి. రాజు హాజరై తమ శుభాశీస్సులను అందించారు. ప్రత్యేక అతిథులుగా కె. వెంకటేష్ ఉదా. ఛైర్మన్, సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయం లాల్దర్వాజ, దైవజ్ఞ శర్మ సరస్వతీ ఉపసకుడు, బొల్లి అధం రాజ్, విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షుడు, దాసరి యాదగిరి పాల్గొని సంస్కృతి, సంప్రదాయం, జానపదాన్ని పరిడవిల్లేలా చేస్తున్న సాంస్కృతిక సంస్థ ,"శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ" అని ప్రశంశల వర్షం కురిపించారు. ఈ సంధర్భంగా ప్రముఖ మృదంగ విద్వాంసుడు డి. జయకుమార్ ఆచార్యను అతిథులు ఘనంగా సత్కరించారు. అలాగే అద్భుతంగా ప్రదర్శించి మైమరపింపజేసిన కళాకారులను అభినందించి మొమెంటోలను, ప్రశంశా పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశంశలందుకున్న 'ఆన్లైన్ మోసాల పట్ల, ఎంజాయితో గంజాయి' పాటలు, 'ఆదివాసీ గిరిజన' నృత్యాలు



హైదరాబాద్ జులై 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : సమాజంలో పెరుగుతున్న ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడానికి కళను ఆయుధంగా మలుచుకున్న జానపద, ఆదివాసీ కళాకారులు అద్భుతంగా పాటలు, ప్రదర్శనలతో ప్రేక్షకుల ప్రశంశలు అందుకున్నారు. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ నగరాలు, పల్లెలు అనే తేడా లేకుండా ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. ఆన్లైన్ మోసాల పట్ల ఎంజాయితో గంజాయి పాటలతో పల్లె నర్సింహా బృందం, ములుగు జిల్లాకు చెందిన కోట ప్రశాంత్ బృందం, లక్ష్మి దేవర ఆదివాసీ నాయక్ పోడు బృందం ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది, ఆలోచింపజేసింది. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా 98వ రోజు మంగళవారం రవీంద్రభారతి లోని పాల్కురికి సోమన్న మూల వేదికపైన నిర్వహించిన ఈ కార్యక్రమంలో 'ఎంజాయితో గంజాయి' పాటలను జానపద కళాకారుడు పల్లె నర్సింహ్ నేతృత్వంలోని సాంస్కృతిక సలహా మండలి సభ్యుల బృందం లయబద్ధంగా పాడిన పాటలతో విశేశంగా అలరించింది. ప్రస్తుత యువత "ఎంజాయ్" పేరుతో తప్పుడు మార్గాల వైపు, ముఖ్యంగా గంజాయి వంటి వ్యసనాల వైపు ఎలా మళ్లుతున్నారు. ఆన్లైన్ ప్రపంచంలో ఎలాంటి మోసాలకు గురవుతున్నారనే అంశాన్ని తమదైన శైలిలో వినిపించారు. అలాగే, అచ్చమైన అడవి తల్లి సంస్కృతి సాంప్రదాయ రీతిలో కోట ప్రశాంత్ బృందం, లక్ష్మి దేవర ఆదివాసీ నాయక్ పోడు బృందం తమ తెగకు చెందిన సాంప్రదాయ వాయిద్యాల లయకు అనుగుణంగా, ప్రత్యేకమైన వేషధారణతో వేదికపైకి వచ్చి తమ ఆదివాసీ నృత్య రీతిలో గిరిజన నృత్యాలు ప్రదర్శిస్తూ, ప్రేక్షకులను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్ళి విశేష ఆదరణను పొందారు.

## జిల్లాలోని అన్ని గురుకులాలలో మంచి రుచికరమైన భోజనం అందించాలి

**- యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 08 జూలై : సిద్దిపేటజిల్లాలోని అన్ని గురుకులాలలో కామన్ డైట్ మెనూ పాటిస్తూ రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురుకుల యాజమాన్యాలను ఆదేశించారు. బుదవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నం, వెజిటేబుల్ బిర్యానీ, ఆలుగడ్డ తమాట, ఫ్రైడ్ గుడ్డు కూర, సాంబారు, పెరుగు లను పరిశీలించారు. వెజిటేబుల్ బిర్యాని నాణ్యత పరిశీలిస్తూ బిర్యానీ నాణ్యత చాలా బాగుందని అభినందించారు. ఇలాగే రోజు వారిగా కామన్ డైట్ మెనూ పాటిస్తున్నారా, చేసిన ప్రతి వంటకం రుచిగా ఉంటుందా అనీ ఆరా తీశారు. విద్యార్థుల హాజరు ప్రకారం కూరగాయలు, వంట సరుకులు కొలత ప్రకారం తీసుకోవాలని, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజన ప్రక్రియను ప్రిన్సిపల్ లేదా ఒక ఉపాధ్యాయులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. వంటగది, డైనింగ్ హాల్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గురుకుల ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా నీటి నిలువలు ఉండకుండా, దోమలు ఈగలు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ మరియుఉపాధ్యాయులను ఆదేశించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులకు 26,000 కనీస వేతనం ఇవ్వాలి...

**- జీజీహెచ్, మెడికల్ కాలేజీ ముందు రెండో రోజు ధర్నా**

**- సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పణ**

**- సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 21 నుంచి సమ్మె హెచ్చరిక**



ఆసిఫాబాద్, జూలై 8 (విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) మరియు మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో జీజీహెచ్, మెడికల్ కాలేజీ ఎదుట రెండో రోజు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. ప్రవీణ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. వెంకట్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బోగే ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది నేటికీ తక్కువ వేతనాలతో శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల క్రితం ఐహెచ్ఎఫ్ఎంఎస్ (IHFMS) ద్వారా పిలిచిన టెండర్లలో జీఓ ఎంఎస్ నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, కార్మికులకు రావాల్సిన సుమారు రూ.13,500 బదులుగా కేవలం రూ.11,000 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని కాంట్రాక్ట్ కార్మికులకు



రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పోరాటం చేస్తున్నాయని పేర్కొన్నారు.

**కార్మికుల ప్రధాన డిమాండ్లు**

- కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు రూ.26,000 కనీస వేతనం చెల్లించాలి.
- ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి.
- 4 పండుగ సెలవులు, 4 జాతీయ సెలవులు, 15 ఆర్జిత సెలవులు అమలు చేయాలి.
- పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా జమ చేయడంతో పాటు ఉల్లంఘించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.
- బోనస్ చట్టం ప్రకారం ఏడాదికి ఒక నెల జీతాన్ని బోనస్‌గా ఇవ్వాలి.
- టెండర్ నిబంధనల్లో పై అంశాలను పొందుపర్చి అమలు చేయాలి.
- గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి.
- ప్రతి నెల జీతం చిట్టీలు అందజేయాలి.

ఈ నెల 9న హైదరాబాద్ కోటిలోని కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ నెల 21 నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్, నాయకులు గంగన్న, సురేష్, మమత, మాధవి, జ్యోతి, ప్రియాంక, శరద్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండల కేంద్రంలోనే యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం చేపట్టాలి

**- మండల ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించిన గ్రామస్తులు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 8 : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలకొండపాక మండల కేంద్రంలో మంజూరైన యంగ్ ఇండియా స్కూల్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అదే ప్రాంతంలో నిర్మించాలని కోరుతూ నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ ఆధ్వర్యంలో కొండపాక గ్రామ ప్రజలు, యువకులు స్థానిక ఎంఆర్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొండపాక మండల కేంద్రానికి సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా స్కూల్ మంజూరైందని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎంఆర్వోతో పాటు సంబంధిత అధికారులు సర్వే నంబర్ 173లో సుమారు 50 ఎకరాల భూమిని పరిశీలించి సర్వే నిర్వహించినట్లు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కొంతమంది నాయకులు యంగ్ ఇండియా స్కూల్‌ను వేరే మండలానికి తరలించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసిందని, ఇది కొండపాక మండల ప్రజల ఆకాంక్షలకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాల మండల కేంద్రంలోనే నిర్మితమైతే పరిసర గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడంతో పాటు మండల అభివృద్ధికి



కూడా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అందువల్ల యంగ్ ఇండియా స్కూల్‌ను కొండపాక మండల కేంద్రంలోనే నిర్మించేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సెల్ బాలనర్సు, వార్డు సభ్యులు ఎర్రబోయిన బాలనర్సు యాదవ్, మంతెన నాగార్జున, వేముల కనకరాజు, బుద్ది నరేష్, ఎర్రబోయిన నారాయణ, రేపాక యాదగిరి, రేపాక రాజు, కొడకండ్ల వెంకటేష్, దుంపలపల్లి భాను, తిమ్మారెడ్డిపల్లి భాస్కర్, పరాంకుశం అరుణ్, తుపాకుల శేఖర్ యాదవ్, పి.వి. అఖిల్, వెలకట్టే మహేందర్, ధమ్మకపల్లి రాంచంద్రం, మెడికల్ షాప్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎం ఈ అంబ్లైజేషన్ చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన వైద్యులు

**- యశోద ఆసుపత్రి న్యూరో ఫిజీషియన్ సాయి సతీష్**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 08,(విజన్ ఆంధ్ర ) : తలనొప్పి తో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మంచిర్యాల జిల్లా గద్దెరగాడికి చెందిన 70 ఏళ్ల మల్లేష్ కు యశోద ఆసుపత్రి వైద్యులు న్యూరో ఫిజీషియాన్ సాయి సతీష్ ఏంబోలైజేషన్ మిడిల్ మెయిన్జియల్ (ఎమ్ ఎమ్ ఈ ) ద్వార వైద్య చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. బుధవారం మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి వైద్యులు న్యూరో ఫిజీషియాన్ సాయి సతీష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం గద్దరాగడి ప్రాంతానికి చెందిన మల్లేష్ వృత్తి రీత్యా మహారాష్ట్ర లోని చంద్రపూర్ జిల్లా గుగ్గుస లోని సింగరేణి సంస్థలొ డబ్ల్యూసిఎల్ లో విధులు నిర్వహిస్తున్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా గద్దె రాగడిలో స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. 2025 నవంబర్ లో తలనొప్పితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఒక్క సారీ కుప్పకూలిపోయి కోమాలో కెళ్లే స్థితికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల సహాయంతో చికిత్స నిమిత్తం మంచిర్యాల పట్టణంలోని మెడి లైఫ్ ఆసుపత్రి లో చేర్పించారు. ఆసుపత్రి వైద్యులు కుమారస్వామి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి, తల లోపల భాగంలో రక్తస్రావం జరుగుతుందని వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు యశోద ఆసుపత్రి లో చేర్పించడం జరిగిందన్నారు. కోమా స్థితి లొ ఉన్న మల్లేష్ హార్ట్ పేషంటు అయి ఉండడంతో ప్రత్యేక శ్రద్ధ వహించి అత్యాధునిక శాస్త్ర చికిత్స నిర్వహించేందుకు తోటి వైద్యుల సహకారంతో తలకు నాలుగు రంధ్రాల ద్వార రక్త స్రావం కాకుండా విజయవంతంగా శాస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు. 2026 జనవరి మాసంలో మరోసారి కోమా స్థితికి చేరినటువంటి కాసువార మల్లేష్ ను ఆసుపత్రికి తరలించడంతో మరోసారి తల భాగంలో శాస్త్ర చికిత్స చేయకుండానే అత్యాధునిక శాస్త్ర చికిత్స తొడ భాగంలో ఉన్న నరం ద్వార తల భాగంలో ఉన్నటువంటి నరాలకు ఎంబలైజేషన్ మిడిల్ మెయిన్జియల్ (ఎమ్ ఎమ్ ఈ ) వైద్య చికిత్సను అందించి మల్లేష్ ను మాములు స్థితికి తీసుకొచ్చారు. కాగా మల్లేష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఎలాంటి అనారోగ్య సమస్యలు తలేత్తకుండా ఆరోగ్యంగా ఉన్నారని, వైద్య శాస్త్రంలో నూతన ఒరవడిని తెచ్చి న్యూరో ఫిజీషియన్ల ద్వారా మంచి ఆరోగ్యాన్ని అందజేసిన యశోద ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మెడిలైఫ్ ఆస్పత్రి వైద్యులు కౌటం కుమారస్వామి,యశోద ఆసుపత్రి మేనేజర్ మల్లేష్,కాసువార మల్లేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లలు బైకులు నడపకుండా సిద్దిపేట పోలీసులు కౌన్సిలింగ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 8: సిద్దిపేట జిల్లా కేంద్రంలో చెకింగ్ పేరిట పోలీసులు హెల్మెట్ కొరకు మరియు డ్రైవింగ్ లైసెన్స్ కంపల్సరీ ఉండాలని రష్ డ్రైవింగ్ నివారించాలని ఉద్దేశంతో రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రచారం చేసిన ఫలితం అంతంతమాత్రంగానే కనిపిస్తుంది. కారణం ప్రజలు పాటించకపోవడమే దీనికి చక్కటి నిదర్శనం ఈరోజు సిద్దిపేట సర్కిల్లో గల బిజెచౌరస్తాపై పెట్రోల్ నిర్వహిస్తుండగా మైనర్ పిల్లల సైతం వాహనాలను తీసుకొని రోడ్లపైకి రావడం కనిపించింది దానికిగాను వారు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. భారతదేశంలో చట్ట ప్రకారం సరియైన వయస్సు లైసెన్స్ లేకుండా బైకులు నడపకూడదని పోలీసులు హెచ్చరికలు చేసిన. కొంతమంది తల్లిదండ్రులు నీరు కారుస్తున్నారని చెప్పవచ్చు చెప్పవచ్చు. తల్లిదండ్రులు 18 లోపు పిల్లలకు మోటార్ సైకిల్ ఇవ్వకండి. బైకు తాళాలు అందుబాటులో లేకుండా చూడాలి. తల్లిదండ్రులు మాత్రం స్వయంగా హెల్మెట్ ధరించి మంచి ఉదాహరణ చూపండి. రోడ్డు నియమాలు వేగం వల్ల కలిగే ప్రమాదాల గురించి వారికి వివరించండి. ఒకవేళ చట్టబద్ధంగా నడపే వయస్సున్న వారికి తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచనప్రాయంగా చెప్పాలి అతివేగం మొబైల్ ఫోన్ వాడడం ముగ్గురు ప్రయాణించడం వంటి వాటిని పూర్తిగా నివారించాలి వర్షం లేదా రాత్రి సమయంలో అత్యవసరం తప్ప అవసరంలేని సమయంలో బైకు వాడకుండా ఉండడం మంచి పద్ధతి. మీ పిల్లల వయసు 14 15 18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ దానికనుగుణంగా మరింత స్పష్టమైన సలహా ఇవ్వడం చాలా మంచిది ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలకు బైకులిచ్చి పంపడం మానుకుంటే ప్రమాదాలు అరికట్టిన వారం అవుతాము కావున చిన్న పిల్లలు రోడ్లపై బైకులతో వచ్చి ప్రమాదాలు కోరి తెచ్చుకోవడం తప్ప వారి యొక్క బంగారు భవిష్యత్తు ప్రమాదంలో చిక్కుకొని నాశనం చేసిన వారు అవుతారు కావున ఇది ఒక సందేశంగా భావించి అందరం కట్టుబడి ఉంటారని. సమాజంలో అందరం ఏకదాటిపై ప్రమాదాల నివారణకు కంకణం కట్టుకోవాలని పిల్లలకు అవకాశం ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి**

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



మెట్ పల్లి జూలై 08 (విజన్ ఆంధ్ర): మెట్‌పల్లి పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం, ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించి నిర్మాణంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఈ భవనాలు కీలకమని పేర్కొన్న కలెక్టర్, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని స్పష్టం చేశారు. ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పనుల నాణ్యతను నిర్ధారించాలని ఆదేశించారు. నిర్మాణ పనులతో పాటు విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, తహసీల్దార్, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు ..

**- ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 8, (విజన్ ఆంధ్ర ) : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడం నగేష్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణం కాపువాడలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ కె.హరిత, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కామ్డె అనిల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని, విజ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. ఉద్యోగాల కొరకు నిర్వహించే పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయంగా జరిగే విషయాలను తెలుసుకోవచ్చని, ప్రాచీన భారతీయ చరిత్రతో కూడిన పుస్తకాలు గ్రంథాలయంలో లభిస్తాయని తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం క్షేత్రస్థాయిలో 12 గంటలు

**- ముళ్ల కంపల నుంచి మోడల్ రోడ్డుగా**

**- రహదారికి కొత్త జీవం పోసిన సర్పంచ్ లావుడ్య పూర్ణ**

కొత్తగూడెం బ్యూరో జూలై 09(విజన్ ఆంధ్ర) : ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న రేగళ్ల పెద్ద తండా గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ మరోసారి తన పనితీరుతో గ్రామస్తుల ప్రశంసలు అందుకున్నారు. పెద్ద తండా నుంచి మునియా తండాకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి ఇరువైపులా ముళ్లకంపలు, పిచ్చి మొక్కలు, పొదలు విస్తరించి సుమారు మూడు కిలోమీటర్ల మేర రహదారి ఇరుకుగా మారడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ లావుడ్య పూర్ణ స్వయంగా చొరవ తీసుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదాపు 12 గంటల పాటు అక్కడే ఉండి పనులను పర్యవేక్షించారు. జేసీబీ, డోజర్ల సహాయంతో రహదారి ఇరువైపులా పెరిగిన ముళ్లకంపలు, పొదలు, పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి రహదారిని విశాలంగా తీర్చిదిద్దారు. దీంతో ఇప్పటివరకు ఇరుకుగా ఉన్న రహదారి డబుల్ రోడ్డును తలపించేలా మారి వాహనాల రాకపోకలకు అనుకూలంగా మారింది. ప్రధాన రహదారి పూర్తిగా శుభ్రం కావడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు,




రైతులు, పాదచారులు ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా ప్రయాణించవచ్చని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన ముళ్లకంపలను తొలగించి రహదారికి కొత్త రూపు తీసుకురావడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ లావుడ్య పూర్ణకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, గ్రామాభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదలకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందిస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్న సర్పంచ్ సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# "గురువు" ముసుగులో కామాంధుడు

- మెమో, TC కోసం వచ్చిన విద్యార్థులపై లైంగిక వేధింపులు
- డెకాయ్ ఆపరేషన్‌తో బట్టబయలైన కొల్లాపూర్ PG కళాశాల ప్రిన్సిపాల్ అఘాయిత్యాలు
- విద్యాసంస్థల నిర్లక్ష్యం, యాజమాన్య మౌనం మళ్లీ బయటపడ్డాయి




ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జులై 08,(విజన్ ఆంధ్ర) : చదువు చెప్పాల్సిన చోటే చీకటి జరిగింది. విద్యార్థుల భవిష్యత్తును అడ్డుపెట్టుకుని లైంగిక వేధింపులకు పాల్పడిన దారుణం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ PG కళాశాలలో వెలుగుచూసింది. దీంతో "విద్యాసంస్థల భద్రత, యాజమాన్యాల బాధ్యత" అనే అంశం మళ్లీ చర్చకు వచ్చింది.

**ఘటన వివరాలు:**

మంగళవారం అర్ధరాత్రి TC కోసం వచ్చిన జగిత్యాలకు చెందిన పీజీ విద్యార్థిపై ప్రిన్సిపాల్ లిమార్క్ పోలోనియస్‌లి అసభ్యంగా ప్రవర్తించాడు. ఇది మూడోసారి. స్వలింగ సంపర్కం వికృత చేష్టలపై విసిగిన విద్యార్థి ప్రతిఘటించడంతో ప్రిన్సిపాల్ గాయపడి పరారయ్యాడు. అంతకుముందే విద్యార్థులు కలిసి డెకాయ్ ఆపరేషన్ చేసి వీడియో తీయడంతో ఈ అఘాయిత్యం మొత్తం బట్టబయలైంది. విషయం తెలియడంతో కళాశాలలో లిహై టెన్షన్‌లి నెలకొంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**విద్యాసంస్థల తీరు - ప్రశ్నార్థకం**

ఈ ఘటనతో పాటు విద్యాసంస్థల్లో నెలకొన్న పలు లోపాలు మళ్లీ తెరపైకి వచ్చాయి.. "TC, మెమో, ఒరిజినల్ సర్టిఫికెట్లు మా దగ్గరే ఉంటాయి" అనే భయంతో విద్యార్థులు వేధింపులను బయటికి చెప్పుకోలేకపోతున్నారుఇదే ఆయుధంగా కొందరు అధికారులు దుర్వినియోగం చేస్తున్నారు. తోటి అధ్యాపకులే సదరు ప్రిన్సిపాల్ చర్యలను సమర్థించడం ద్వారా "ఇది ఒంటరి ఘటన కాదు, వ్యవస్థాగత సమస్య" అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదు వచ్చినా పైకి పొక్కకుండా కప్పిపుచ్చే ధోరణి ఉంది.అర్ధరాత్రి ప్రిన్సిపాల్ విద్యార్థితో ఒంటరిగా ఉండటం, జజుఎలు లేకపోవడం, ఫిర్యాదు పెట్టె లేకపోవడం – ఇవన్నీ యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనం. చాలా కళాశాలల్లో విద్యార్థులు తమ సమస్య చెప్పుకునేందుకు ఒక వ్యవస్థ లేదు. దీంతో భయంతో మౌనంగా ఉండిపోతున్నారు.

**విద్యార్థుల ఆగ్రహం:**

"మేం చదవడానికి వస్తే ఇక్కడ మా ప్రాణాలకే రక్షణ లేదు. మెమో కోసం వస్తే ఇలా వేధిస్తే ఎవరి దగ్గరికి వెళ్లాలి?" అని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. "ఇలాంటివి తరచూ జరుగుతున్నా బయటికి చెప్పుకోలేక చాలామంది మనోవేదనకు గురవుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల స్పందన:**

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. "విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. నిందితుడిపై కఠిన చర్యలు తప్పవు. ప్రతి కళాశాలలో కంప్లైంట్ సెల్, జజుఎలు తప్పనిసరి చేస్తాం" అని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు కళాశాలను తనిఖీ చేసి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి, యాజమాన్యానికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.

**నిపుణులు, సంఘాల డిమాండ్:**

విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులపై ప్రత్యేక చట్టం, కఠిన శిక్షలు తీసుకురావాలి. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంటనే ఇచ్చేయాలి. బంధించి ఉంచడాన్ని నేరంగా పరిగణించాలి. ప్రతి కళాశాలలో మహిళా/పురుష ఫిర్యాదు కమిటీ, 24/7 హెల్ప్‌లైన్, జజుఎ తప్పనిసరి గా ఉండేలా చూడాలి. ప్రతి 6 నెలలకు ఒకసారి విద్యాసంస్థల్లో భద్రతా ఆడిట్ చేయాలి అని డిమాండ్ చేస్తున్నారు.. ఒక విద్యార్థి ధైర్యం వల్ల ఒక వ్యవస్థలోని కుళ్లు బయటపడింది. "గురువు దేవుడు" అనే నమ్మకాన్ని కొందరు స్వార్థపరులు నాశనం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం, యాజమాన్యాలు, సమాజం కలిసి విద్యాసంస్థలను నిజమైన "విద్యా గుడులుగా" మార్చాలి. లేకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతూనే ఉంటాయి.

# వర్షాకాలంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జులై 08 (విజన్ ఆంధ్ర) : వర్షాకాలం మొదలైంది. రోడ్లు తడిగా, జారుడుగా మారడంతో రోడ్డు ప్రమాదాల సంభావ్యత పెరిగింది. ఈ నేపథ్యంలో లిమహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి జానకి ఐపీఎస్ జిల్లా ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాణనష్టాన్ని నివారించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచిస్తున్న జిల్లా ఎస్పీ... (ఫైల్ ఫోటో)

**వర్షాకాలంలో వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు..**

వర్షాకాలంలో చిన్న పొరపాటు కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. తడి రోడ్లపై టైర్ల గ్రిప్ తగ్గుతుంది. బ్రేక్ వేసిన వెంటనే వాహనం ఆగదు. అందుకే వేగ పరిమితిలోనే వాహనం నడపాలని, ద్విచక్ర వాహనదారులు ×ూ× గుర్తింపు ఉన్న హెల్మెట్, కారు డ్రైవర్లు, సహ ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. ఇది ప్రాణాలను కాపాడుతుందని తెలుపుతూ, ముందు వెళ్లే వాహనానికి కనీసం 2 వాహనాల దూరం ఉంచాలి. ఆకస్మికంగా బ్రేక్ వేసే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి. వర్షం, పొగమంచులో దృశ్యమానత తక్కువగా ఉంటుంది,హెడ్‌లైట్, పార్కింగ్ లైట్లు వెలిగించి ఇతర వాహనదారులకు సంకేతాలు ఇవ్వాలి. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రిఫ్లెక్స్‌లు తగ్గి ప్రమాదాలు జరుగుతాయని ఇలాంటి వారిపై కేసు నమోదుతో పాటు లైసెన్స్ రద్దు చేస్తాం అని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడడం, మెసేజ్‌లు చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. యువకులు మరి ఎక్కువగా హ్యాండ్స్-ఫ్రీ గా నడుపుతూ ప్రమాదాల బారిన పడతారని, అలా చేయడం వల్ల దృష్టి మరలుతుందని ఆక్సిడెంట్ అయ్యే విధంగా జకరుగుతాయి అని అన్నారు.కాబట్టి వాహనం ఆపిన తర్వాతే ఫోన్ వాడేలా వాహనదారులు చూసుకోవాలని అన్నారు.




ఎస్పీ ఆదేశాల మేరకు మైనర్లకు అవగహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు... (ఫైల్ ఫోటో)

మైనర్ల డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తల్లిదండ్రులదే బాధ్యత 18 సంవత్సరాల లోపు పిల్లల చేతిలో వాహనం ఇవ్వొద్దు అని ఎస్పీ జానకి కుటుంబాలకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనాన్ని వెంటనే సీజ్ చేస్తాం అని మైనర్‌పై, వాహన యజమానిపై మోటారు వాహన చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తాం అని అన్నారు. తల్లిదండ్రులకు కూడా జరిమానా, జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. "సరదా కోసం బైక్ ఇచ్చే ముందు ఒకసారి ఆలోచించండి. మీ పిల్లల భవిష్యత్తు, ఇతరుల ప్రాణాలు మీ చేతుల్లోనే ఉన్నాయి" అని ఎస్పీ తల్లిదండ్రులను కోరారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చర్యలు**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ పలు కార్యక్రమాలు చేపట్టింది. తాగి డ్రైవింగ్, ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించేందుకు హైవేలు, నగరంలోని ప్రధాన కూడళ్లలో బ్రీత్ అనలైజర్ తనిఖీలు, సీసీ కెమెరాల నిఘా ముమ్మరం చేశామని, జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు,బస్ స్టాండ్‌లు, హైవేల వెంబడి ట్రాఫిక్ పోలీసుల ద్వారా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం అన్నారు. గతంలో ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి అక్కడ సైన్ బోర్డులు, బారికేడ్లు, అదనపు సిబ్బందిని మోహరించాం. హైవేలు, జాతీయ రహదారులపై రాత్రి, పగలు తనిఖీలు ముమ్మరం చేశారు. అతివేగం, ఓవర్‌లోడ్ వాహనాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం.

**మాడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసులతో నిఘా...**

కొంతమంది యువకులు తమ వాహనాలకు కంపెనీ అమర్చిన సైలెన్సర్ల స్థానంలో అధిక శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చుకొని రోడ్లపై సంచరిస్తూ శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించడంతో పాటు వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు, రోగులు మరియు సాధారణ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తాయని పేర్కొన్నారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో వాహనాలు నడిపే వారిపై జిల్లా వ్యాప్తంగా నిరంతరం ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ వాహనాలకు కంపెనీ నిర్దేశించిన సైలెన్సర్లనే ఉపయోగించి, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

**ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి**

"పోలీసులు ఎంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా, వాహనదారులు బాధ్యతగా ఉండకపోతే ప్రమాదాలు ఆగవు. మీ ఇంట్లో మీ కోసం ఎదురుచూసే వారున్నారు




ఎస్పీ ఆదేశాల మేరకు మాడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు...

అనే విషయం గుర్తుంచుకోండి అని ఎస్పీ జానకి భావోద్వేగంగా విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో నదులు, కాలువలపై ఉన్న వంతెనలు, అప్రోచ్ రోడ్లపై నీరు ప్రవహిస్తుంటే రిస్క్ చేయవద్దని, ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే లిడయల్ 100లి లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖకు ప్రథమ ప్రాధాన్యం. వర్షాకాలంలో అందరూ నిబంధనలు పాటిస్తూ, తాగి డ్రైవింగ్, ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి ఆకాంక్షించారు....

# మాజీ ఎంపిపి బేరసత్యనారాయణ ఇంటిపై దాడి హేయమైన చర్య

- తీవ్రంగా ఖండించిన భాజపా జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 08,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల మాజీ ఎంపీపీ, బీజేపీ నాయకుడు బేర సత్యనారాయణ నివాసంపై మంగళవారం రాత్రి జరిగిన దాడి పిరికిపందల చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగ్నూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో మంచిర్యాల మేయర్ ధరణి మధుకర్ అనుచరులు బేర సత్యనారాయణ ఇంటిపై దాడి చేసి, ఇంటి అద్దాలను ధ్వంసం చేయడం, తలుపులు బలవంతంగా తెరిచేందుకు ప్రయత్నించడం, కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ బెదిరించడం, ఇంటి వద్ద భయానక వాతావరణాన్ని సృష్టించడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమేనని, అయితే వాటిని చర్చలు, విమర్శలు, ప్రెస్ మీట్లు వంటి ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా వ్యక్తపరచాలని, ఇలాంటి రౌడీయిజం, వ్యక్తిగత దాడులు, బెదిరింపుల సంస్కృతికి ఎలాంటి స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు.గతంలో కూడా మంచిర్యాల మేయర్ ధరణి మధుకర్ పై పలు ఆరోపణలు ఉన్నాయని, అనేక మందిపై దాడులకు పాల్పడ్డారనే విమర్శలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన అవినీతి, అక్రమాలను బేర సత్యనారాయణ ప్రజల ముందుకు తీసుకురావడం, ప్రశ్నించడం వల్లే కక్షసాధింపు ధోరణితో ఈ దాడి జరిగిందని ఆరోపించారు. బేర సత్యనారాయణ కుటుంబ సభ్యుల ప్రాణాలకు పూర్తి భద్రత కల్పించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగ్నూరి వెంకటేశ్వర్ గౌడ్ ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో శ్రీరాంపూర్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు అమరశెట్టి రాజు, కార్పొరేటర్లు బోట్ల సత్యనారాయణ అనిత, కస్తూరి నాగరాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల అశోక్ వర్ధన్, సదానందం, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్ రావు, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పానుగంటి మధు, బీజేపీ రాష్ట్ర కార్యకర్త దుర్గం అశోక్, మాజీ ఎంపీటీసీ మోటపలుకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్‌నగర్‌కు మరిన్ని మౌలిక వసతులు

- -అభివృద్ధే లక్ష్యంగా పనులు వేగవంతం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- -సూరారం డివిజన్‌లో అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన
- -కాలనీ సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే
- -భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు త్వరలో పూర్తి చేస్తామన్న హామీ
- -పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతుల విస్తరణపై దృష్టి
- -అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- -స్థానిక నాయకులు, అధికారులు, కాలనీవాసులతో కలిసి పాదయాత్ర





సూరారం, జూలై 8 (విజన్ ఆంధ్ర): ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. 293వ సూరారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో బుధవారం జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కాలనీలో మౌలిక వసతులను విస్తరిస్తున్నామని చెప్పారు. భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి కాలనీని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. పాదయాత్ర సందర్భంగా స్థానికులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈఈ అనురాగ్, వాటర్ వర్క్స్ డీజీఎం రవి నాయక్, మేనేజర్ రోహిణి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, కోల రవీందర్ ముదిరాజ్, సిద్ధిక్, కోల శ్రీకాంత్, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, యోగ మల్లేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఎర్రవ ల్లి శ్రీనివాస్ నియామకం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూలై 8 : సిద్దిపేట జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులుగా ఎరవెల్లి శ్రీనివాస్.ను.ఎన్నుకున్నారు. నిరుద్యోగ కళాకారులకు ఉపాధి మార్గం దిశగా. ఆలోచన చేస్తానని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని. సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల కోసం నా వంతు ప్రయత్నం తప్పకుండా చేస్తానని. శ్రీనివాస్ అన్నారు.. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు. దరువు అంజన్న. రాష్ట్ర చైర్మన్‌అనువోజు వెంకన్న.. రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి దాసు. రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్.జిల్లా నాయకులు భుజంగం పరమేష్ రాజు.. తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈరోజు ఎన్నిక కాబడిన కమిటీలో. జిల్లా ఉపాధ్యక్షులుగా తునికి రాజు పాకాల భూపతి.. కార్యదర్శిగా పిల్లిట్ల భుజంగం. ప్రధాన కార్యదర్శిగా పరమేష్ కోశాధికారిగా కందకట్ల రాజు సంయుక్త కార్యదర్శిగా బొల్లం రాజేష్. ధన రేఖ.. ప్రచార కార్యదర్శిగా చిన్న గుండవెల్లి రాజు. గౌరవ అధ్యక్షులుగా దుబ్బాక శ్యామ్సుందర్. గౌరవ సలహాదారులుగా ఇనుప సురేష్ పిల్లిట్ల శశిధర్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు తెలియజేశారు.. ఇట్టి కార్యక్రమంలో కళాకారులు పి ల్లిట్ల విధమౌళి ఉదయ్ కనకరాజు రేణుక. పిన్నింటి బాబు రమేష్ మల్లేశం శ్రీనివాస్ తదితర 50. మంది కళాకారుల సమక్షంలో ఇట్టి కార్యక్రమం జరిగింది జరిగింది..

# వొకేషనల్ జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన దుబ్బాక విద్యార్థులు



దుబ్బాక విజన్ ఆంధ్ర రిపోర్టర్ : వొకేషనల్ జాబ్ మేళాలో తమ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ చంద్రయ్య తెలిపారు. మంగళవారం నాడు సికింద్రాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు తమ కళాశాల నుంచి వొకేషనల్ గ్రూపులకు చెందిన విద్యార్థులు హాజరు కాగా ఆఫీస్ అసిస్టెంట్ షిప్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్ గ్రూపులకు చెందిన నలుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఇంటర్మీడియట్ కమిషనర్ అభిలాష అభినవ్ చొరవతో ఈనెల 6, 7, 13, 14 తేదీల్లో వొకేషనల్ విద్యార్థులకు అప్రెంటిస్ షిప్ కమ్ జాబ్ మేళాలు కొనసాగుతున్నాయన్నారు. వివిధ సంస్థలు, పరిశ్రమలు ఆయా మేళాలకు విచ్చేసి, విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్నాయని అన్నారు. అందులో భాగంగా మంగళవారం నాడు సికింద్రాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ఈ మేళాకు హాజరైన తమ కళాశాల విద్యార్థులు నలుగురికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చంద్రయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవీందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన సంబంధిత లెక్చరర్లను కూడా వారు అభినందించారు. అత్యధిక ఉపాధి అవకాశాలు కలిగిన వొకేషనల్ కోర్సులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారు సూచించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.